RNI:TS-28-0030298

తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 291 గురువారం, నవంబర్ 12, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

తెలంగాణలో వచ్చే ఏడాది నుంచే

10+2 విధానం..

సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

హైదరాబాద్, నవంబర్ 11: తెలంగాణలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి 10o2 విధానం అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈరోజు (బుధవారం) విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. తెలంగాణ విద్యావిధానంలో సంస్కరణలు తీసుకురావాలని నిర్ణయించామని.. ఆధునిక అవసరాలకు అనుగుణంగా విద్యా విధానంలో మార్పులు తీసుకురావాల్సిందే అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ మొదటి ప్రాధాన్యమని చెప్పుకొచ్చారు.ఏ ఒక్క విద్యార్థికి నష్టం జరగకుండా ఉండాలన్నదే ప్రభుత్వ ఆలోచన



అని సీఎం అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 10o2 విధానం అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. 12వ తరగతి నుంచి నైపుణ్యంపై దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. 9 నుంచి 12వ తరగతి వరకు ఉన్నత విద్యగా పరిగణించి ప్రత్యేక విద్యను అందించాలని ఆదేశించారు.తెలంగాణ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిందే అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు ఇకపై అద్దె

భవనాల్లో ఉండకూడదు

: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 11: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖపై నిర్వహించిన సమీక్ష అనంతరం.. సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా విద్యారంగంలో సంస్కరణలు చేపడుతున్నట్లు సీఎం వెల్లడించారు. 'విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా విద్యా రంగంలో సంస్కరణలు చేపడుతున్నాం. ఈ క్రమంలో రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని వచ్చే ఏడాది నుంచి అమలు చేస్తున్నాం. ఈ మేరకు నర్సరీ నుంచి 4వ తరగతి వరకు ప్రాథమిక విద్య.. 5 నుంచి 8 వరకు సెకండరీ.. 9 నుంచి 12వ తరగతి వరకు సీనియర్ సెకండరీ విద్యా భ్యాసంగా విభజిస్తారు. పదో తరగతి తర్వాత విద్యార్థుల డ్రాపౌట్స్ తగ్గించడమే ఈ నూతన విధాన లక్ష్యం. హాస్టళ్లలో విద్యార్థులకు అన్నీ రకాల సౌకర్యాలను కల్పించాలి. ముఖ్యంగా సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు ఇకపై అద్దె భవనాల్లో ఉండకూడదు. పాఠశాలలు, హాస్టళ్లలో మరుగుదొడ్లను నిర్మించడంతో పాటు, నిరంతర నీటి వసతి కల్పించాలి. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి. విద్యా సంస్థల నిర్మాణాలకు సంబంధించి నాణ్యత విషయంలో రాజీ వద్దు.

పుట్టిన ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందించడమే

ప్రభుత్వ లక్ష్యం

: భట్టి విక్రమార్క



హనుమకొండ, నవంబర్ 11: తెలంగాణ బిడ్డలు ప్రపంచాన్ని శాసించేలా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు (బుధవారం) కాజీపేటలో పర్యటించిన డిప్యూటీ సీఎం.. తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 27 లక్షల మంది విద్యార్థులకు ఏకకాలంలో బ్రేక్‌ఫాస్ట్ అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని ఉపముఖ్యమంత్రి అన్నారు. ఇది దేశంలోనే కాదు, ప్రపంచంలోనే ప్రత్యేకమని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.కాజీపేట పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టికి మడికొండలో స్థానిక కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు.

వాటికి ఆశపడకుండా ఓటేయండి'..

గ్రాడ్యుయేట్లకు కవిత పిలుపు

హైదరాబాద్, నవంబర్ 11: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని పోరాటాలు చేసినా మార్పు రావడం లేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శలు గుప్పించారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. ఓటు ద్వారా ఇచ్చే తీర్పుతోనే మార్పు సాధ్యమన్నారు. త్వరలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. 4 కోట్ల మందిలో 80 లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఉన్నారని చెప్పారు. అయితే 80 లక్షల్లో 10 లక్షల మంది కూడా నమోదు చేసుకోలేదన్నారు.ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కవిత కోరారు. వారి ఓటుతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు బుద్ధి చెప్పే అవకాశం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా 8 మంది యువ ఎంపీలు ఉంటే ఒక్కరే పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ లేని వారు ఉన్నారని చెప్పారు. తెలంగాణ ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ రూ.200 కోట్లు ఖర్చు చేసి



ఈ ఎన్నికల్లో గెలవాలని చూస్తోందని ఆరోపించారు. యువత డబ్బులకు అమ్ముడు పోకుండా ఓట్లు వేయాలని సూచించారు.

77 నియోజకవర్గాల్లో ఈ ఎన్నికలు జరుగుతున్నాయని.. నేటి నుంచి అధికారికంగా ప్రచారాన్ని ప్రారంభించినట్లు కవిత వెల్లడించారు. టీఆర్ఎస్ అభ్యర్థులకు వీర తిలకం దిద్ది యుద్ధరం గంలో దింపుతున్నామని చెప్పారు. కలిసి వచ్చే పార్టీలతో ఎన్నికల్లో ముందుకు వెళ్తామని వెల్లడించారు. టీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల సంఘం అధికారిక గుర్తింపు ఉందన్నారు. కొన్ని అభ్యం తరాలు వచ్చాయని.. వాటికి సంబంధించిన సమస్యలు త్వరలో పరిష్కారమవుతాయని కవిత పేర్కొన్నారు.

రైతులు మంచిగుండాలని కీలక

నిర్ణయాలు తీసుకున్న నాయకుడు కేసీఆర్

: కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 11:2014లో కేసీఆర్ పదవీ బాధ్యతలు చేపట్టిన నాడు.. అప్పటికి సమైక్యపాలనలో, కాంగ్రెస్ పాలన నీటి తీరువా కట్టించేది. నీళ్లకు పన్ను ఉండే.. కానీ కేసీఆర్ రాగానే కీలక నిర్ణయం తీసు కున్నరు.. చెరువులను బాగు చేయడంతోపాటు నీటి తీరువా శాశ్వతంగా రద్దు చేసి అప్పటిదాకా నీటి పన్ను రూ.300 కోట్ల బకాయిలు ఉంటే మాఫీ చేసిర్రు కేసీఆర్ అని అని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.నిర్మల్ రైతు గర్జన సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. సమైక్యపాలనలో కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ కష్టాలు ఎన్నడూ కూడా రోజులకు



4గంటలు కరెంట్ వ్యవసాయానికి ఇచ్చింది లేదు.. మరి ఆ పరిస్థితి నుంచి కేవలం 6 నెలల లోపే కేసీఆర్ నాయకత్వంలో బ్రహ్మాండంగా మన సింగరేణికి కొత్త జీవం పోసి.. బొగ్గు ఉత్పత్తి చేసి విద్యుదుత్పత్తి కేంద్రాలు కట్టి.. కరెంట్ ఎక్కడుంటే అక్కడ కొనుగోలు చేసి తీసుకొచ్చి జనరేటర్లు, ఇన్వ ర్టర్లు బంద్ అయి 60 ఏండ్ల కరెంట్ కష్టాలు తీర్చి 24 గంటలు నాణ్యమైన కరెంట్ ఇచ్చిన నాయకుడు కేసీఆర్ అని పున రుద్ఘాటించారు.సమైక్యాంధ్రప్రదేశ్‌లో రైతులకు అప్పుల బాధ, ఆత్మ హత్యల బాధ.. మిత్తీలు మీద పడి రైతులు ఆగమైన పరిస్థితి. కేసీఆర్ అందుకే ఒక నిర్ణయం తీసుకున్నరు.. అప్పు నుంచి రైతును విముక్తి చేయాలి. రుణ విముక్తి జరగాలే.. భార తదేశంలో రైతు దగ్గర భూమి శిస్తు పేరు మీద, నీటి తీరువా పేరు మీద.. ఇంకో పేరు మీద తీసుకున్న ప్రభుత్వాలున్నయి.. ప్రభు త్వానికి కట్టుడే తప్ప రైతుకు ఇచ్చిందేమి లేదు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80ఏండ్లు అయితుంది.. భార తదేశంలోనే రైతుకు పెట్టుబడి సాయం చేయాలని ఆలోచన చేసిన మొట్టమొదటి ఓకే ఒక్క అడుగుతున్నా.

తమిళనాడు ఎమ్మెల్యేల తీరుతో ప్రభుత్వంపై విమర్శలు..

అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన సీఎం విజయ్



తమిళనాడు: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తన టీవీకే పార్టీ ఎమ్మెల్యేలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేల తీరుతో విజయ్ సర్కారు పై తీవ్ర విమర్శలు వస్తుండటంతో ఆ యన దిద్దుబాటు చర్యలకు దిగారు. పార్టీకి చెం దిన కొందరు ఎమ్మెల్యేల ప్రవర్తన సరిగ్గా లేక పోవడం, ప్రజలపై దాడులకు పాల్పడినట్లు వస్తు న్న వార్తలు టీవీకే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాయి.ఎమ్మెల్యేల తీరుపై ప్రతిపక్షాలు, ప్రజల నుంచి విమర్శలు వస్తుండడంతో వారికి దిశానిర్దేశం చేయడానికి ఈ మీటింగ్ ఏర్పాటు చేశారు. పార్టీ ప్రతినిధులు, ఎమ్మెల్యేలు క్రమశిక్షణతో వ్యవ హరించాలని, తమ అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా ప్రజల సమస్యలకు స్పందించాలని విజయ్ తన ఎమ్మెల్యేలను హెచ్చరించారు. ఇటీవల రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న దోపిడీలు, హత్యల గురించి డీఎంకే అధ్యక్షుడు ఎంకె స్టాలిన్ మాట్లాడుతూ.. ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.విజయ్ ప్రభుత్వ తీరుతో తమిళనాడులో శాంతిభద్రతలు ఐసీయూలో ఉన్నాయని, పరిపాలన కోమాలోకి వెళ్లిపో యిందని స్టాలిన్ విమర్శించారు. ఒకే రోజు 17 హత్యలు జరిగాయని, ఒక టీవీకే ఎమ్మెల్యే మహిళా జిల్లా కలెక్టర్‌కు అసభ్య కరమైన సందేశాలు పంపారనే ఆరోపణలు ఉన్నాయని స్టాలిన్ చెప్పారు.

భూ రీసర్వే, ఇందిరమ్మ ఇళ్లపై కలెక్టర్లకు

మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు



హైదరాబాద్, నవంబర్ 11: భూ రీసర్వే, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ క్రమంలోనే భూ రీసర్వే, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. భూ రీసర్వే ప్రక్రియను కలె క్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు.సర్వే అనంతరం అభ్యంతరాల స్వీకరణపై రైతులకు అవగాహన కల్పించాలని, నోటీసుల జారీ తర్వాత ప్రతి 15 రోజులకు గ్రామాల్లో చాటింపు నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుతం 708 రోవర్లతో కొనసాగుతున్న రీసర్వేకు వారం రోజుల్లో అదనంగా 400 రోవర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని 141 రెవెన్యూ గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా రీసర్వే చేపడుతున్నట్లు, ఎస్ఓపీలో అవసరమైన మార్పులు, చేర్పులు చేయనున్నట్లు వెల్లడించారు. రెవెన్యూ--ఫారెస్ట్ భూముల సరిహద్దుల నిర్ధారణ, 22ఎ భూముల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి.. పెండింగ్‌లో ఉన్న గృహ నిర్మాణ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి కలెక్టర్లను ఆదేశించారు.

ఇదే స్ఫూర్తితో స్వచ్ఛాంధ్ర సాధనకు

అంతా కలిసి పనిచేద్దాం

: సీఎం చంద్రబాబు



అమరావతి, నవంబర్11: స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26 అవార్డులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 6 జాతీయ అవార్డులను దక్కించుకోవడంపై సీఎం చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో 10వ స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మంత్రి నారాయణ, ఏపీ మున్సిపల్ శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్ అవార్డులు అందుకున్నారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా స్పందిం చారు.'విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి, గుంటూరు, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్లకు, కుప్పం మున్సిపాలిటీకి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను సాధించిన సందర్భంగా శుభాకాంక్షలు. పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది, ఉద్యోగులు, అధికారుల శ్రమ, పనితీరు వల్లనే ఈ ఘనత సాధ్యమైంది'.'6 జాతీయ అవార్డులు దక్కించుకోవడం గర్వకా రణం. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారి చేతుల మీదుగా అవార్డులు అందుకున్న అభినందనలు.

శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న జర్నలిస్ట్, బీఆర్ఎస్ నాయకులు





పరిగి, నవంబర్ 12 (తెలంగాణ డైలీ న్యూస్) : శ్రీశైల క్షేత్రంలోని శ్రీ మల్లికార్జున స్వామివార్లను 'తెలంగాణ డైలీ న్యూస్' ఎడిటర్ అండ్ రిపోర్టర్ సి. క్రిష్ణ, వికారాబాద్ జిల్లా పరిగి మండలం ఖుదావంద్‌పూర్ గ్రామ సర్పంచ్ మోడే యాదయ్యలతో పాటు ముఖ్య నాయకులు దర్శించుకున్నారు. ఈ బృందంలో మల్లెమన్ గూడ టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ నాయకులు తుమ్మల శ్రీశైలం, ఖుదావంద్‌పూర్ బీఆర్ఎస్ నాయకులు కావలి రమేష్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో శ్రీ మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి, వేదాశీర్వచనం అందించారు.అనతరం వారు మాట్లాడుతూ. పరమశివుని దివ్యక్షేత్రమైన శ్రీశైలంలో స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. స్వామివారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యా లు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేసినట్లు వెల్లడించారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థిని ఎంపిక



కుల్కచర్ల, నవంబర్ 12 (తెలంగాణ డైలీ న్యూస్) : వికారాబాద్ జిల్లా, కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని ఎం. అఖిల రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి తెలిపారు. ?ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ...ఈ నెల 10వ తేదీన పరిగి మొదటి పాఠశాలలో నిర్వహించిన పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్.జి.ఎఫ్) పద్నాలుగేళ్ల లోపు బాలికల వాలీబాల్ ఎంపిక పోటీలలో మా పాఠశాల విద్యార్థిని ఎం. అఖిల అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. మా విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో కూడా రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి" అని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో పాఠశాల శారీరక శిక్షణా ఉపాధ్యాయులు (పి.టి) కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. "మా విద్యార్థిని అఖిల క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, పట్టుదలతో సాధన చేసి ఈ ప్రతిభను చాటుకుంది. తను కఠిన సాధన చేయడం వల్లే రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించి పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తేవాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. ?రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినిని ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, శారీరక శిక్షణా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కలకు నిలయంగా ముజాహిద్‌పూర్ రైతు వేదిక

- అధికారుల నిర్లక్ష్యం అస్తవ్యస్తంగా రైతు వేదిక పరిసరాలు...





కుల్కచర్ల, నవంబర్ 12 (తెలంగాణ డైలీ న్యూస్): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ క్లస్టర్ రైతు వేదిక భవనం పట్ల సంబంధిత అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానిక గ్రామస్తులు, రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ భవనాన్ని నిర్మించినప్పటికీ, అధికారుల నిర్వహణ లోపంతో ప్రస్తుతం అనాదరణకు గురవుతోంది. ?అధికారులు అటువైపు కనీసం కన్నెత్తి కూడా చూడకపోవడంతో రైతు వేదిక ఆవరణలో పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు విపరీతంగా మొలిచాయి. అంతేకాకుండా రక్షణగా ఉన్న తలుపుకు (డోర్‌కు) పూర్తిగా చెదలు పట్టి భారీ బొక్క పడింది. డోరు విరిగిపోవడంతో భవనంలోకి నిత్యం వీధి కుక్కలు, విషసర్పాలు యథేచ్ఛగా వెళ్లి వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల రైతు వేదిక పరిసర ప్రాంతాల్లోకి వెళ్లడానికే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.?లక్షల రూపాయల ప్రభుత్వ సొమ్ముతో నిర్మించిన భవనం అధికారుల అలసత్వంతో పాడుబడటంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించి, దెబ్బతిన్న తలుపు స్థానంలో నూతన డోర్‌ను ఏర్పాటు చేయాలని ముజాహిద్‌పూర్ క్లస్టర్ రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

కశ్మీర్ సంప్రదాయ కుంపటి 'కాంగ్రీ'కి సరికొత్త హంగులు



కశ్మీర్ సాధారణంగా చలికాలం వచ్చిందంటే చాలు జనం చలికి వణికిపోతుంటారు. ఉదయం నిద్ర లేవాలన్నా కష్టమే. ఒంటి మీద దుప్పటి కూడా తీయాలనిపించదు. మరి మన దగ్గరే ఇలా ఉంటే కశ్మీర్ లోయలో పరిస్థితి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. హిమాలయ పర్వత శ్రేణుల మధ్య ఉండటంతో అక్కడ ఉష్ణోగ్రత తక్కువగా ఉండి చలి మరింత తీవ్రంగా ఉంటుంది. ఎత్తైన కొండలు ఉండటంతో సూర్యరశ్మి కూడా సరిగా అందక చలి తీవ్రత పెరుగుతుంది. అందుకే చలి నుంచి రక్షించుకోవడానికి స్థానికులు సంప్రదాయ కాంగ్రీలను వెంటపెట్టుకొని తిరుగుతుంటారు. చలికాలంలో వెచ్చదనం కోసం కశ్మీర్ ప్రజలు తరతరాలుగా ఉపయోగిస్తున్న ఈ సంప్రదాయ ఫైర్‌పాట్ (కుంపటి) కాంగ్రీకి ఇప్పుడు కొత్త రూపు వచ్చింది. కశ్మీర్ సోపోర్ ప్రాంతం నోపోరా గ్రామానికి చెందిన 24 ఏళ్ల యువకుడు జాహిద్ షౌకత్ దార్ తన వినూత్న ఆలోచనతో ఈ పురాతన కుంపటికి ఆధునిక హంగులు అద్దాడు. సాధారణంగా కాంగ్రీ చుట్టూ ఉండే విల్లో కొమ్మలతో అల్లే బుట్ట స్థానంలో జాహిద్ పూర్తిగా చెక్కను ఉపయోగించి కొత్త తరహా కాంగ్రీలను రూపొందిస్తున్నారు.

విల్లో బుట్టకు బదులుగా చెక్కతో తయారీ

సాధారణ కాంగ్రీలో మట్టి పాత్రను విల్లో కొమ్మలతో అల్లిన బుట్టలో అమర్చుతారు. ఆ మట్టి పాత్రలో మండే నిప్పు బొగ్గులను (నిప్పు కణికలు) ఉంచి చలిని కాచుకుంటారు. అయితే కశ్మీరీ యువకుడు ఈ తయారీ విధానంలో కొన్ని మార్పులు చేశారు. మట్టి పాత్రను అలానే ఉంచి, దాని చుట్టూ ఉండే విల్లో బుట్టను తొలగించి చెక్కతో అందమైన ఆకృతులు, సున్నితమైన చెక్కడాలతో కొత్త రూపం తీసుకొచ్చారు. సాధారణం వాటి కంటే ఈ చెక్క కాంగ్రీలు చాలా రూపం తీసుకొచ్చారు. సాధారణం వాటి కంటే ఈ చెక్క కాంగ్రీలు చాలా ఎక్కువ కాలం మన్నికగా ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయని స్థానికులు చెబుతున్నారు. సాధారణ కాంగ్రీలతో పోలిస్తే ఇవి మరింత ఆకర్షణీయంగా కూడా ఉండటంతో జాహిద్‌కు ఇప్పటికే భారీగా ఆర్డర్లు వరూపం తీసుకొచ్చారు. సాధారణం వాటి కంటే ఈ చెక్క కాంగ్రీలు చాలా ఎక్కువ కాలం మన్నికగా స్తున్నాయి. ప్రస్తుతం ఎలక్ట్రిక్ హీటింగ్ పరికరాల అందుబాటులోకి రావడంతో వీటి వాడకం కొంత తగ్గినట్లు జాహిద్ చెబుతున్నారు. దీంతో కాంగ్రీకి కొత్త రూపు ఇచ్చి, కశ్మీర్ ప్రజల్లో మళ్లీ ఆసక్తి పెంచాలన్న ఉద్దేశంతోనే ఈ ప్రయోగం చేసినట్లు వివరించారు.

కొన్ని రోజుల్లో 50 కాంగ్రీల విక్రయం

కొత్త డిజైన్‌తో తయారు చేసిన కాంగ్రీలను అమ్మకానికి ఉంచిన కొద్ది రోజుల్లోనే వినియోగదారుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటివరకు 50 కాంగ్రీలు విక్రయించినట్లు జాహిద్ తెలిపారు. శ్రీనగర్ సహా సౌత్ కశ్మీర్‌లోని పలు ప్రాంతాల నుంచి కొనుగోళ్ల కోసం ఫోన్లు వస్తున్నాయని చెప్పారు. దక్షిణ కశ్మీర్ నుంచి ఇప్పటికే కొందరు ఆర్డర్లు ఇచ్చారని, త్వరలోనే వాటిని సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు. కాంగ్రీ ధర దాని తయారీలో ఉపయోగించే చెక్క, ఇతర వస్తువుల నాణ్యతను బట్టి మారుతుందని జాహిద్ తెలిపారు. కశ్మీర్‌కు చెందిన వారితో పాటు ఇతర ప్రాంతాల ప్రజలు కూడా ఈ కొత్త డిజైన్ కాంగ్రీలపై ఆసక్తి చూపిస్తున్నారని పేర్కొన్నారు.


కశ్మీర్ సంప్రదాయానికి కొత్త గుర్తింపు

కాంగ్రీ అనేది కేవలం చలి కాచుకునే పరికరం మాత్రమే కాదు. కశ్మీర్ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగిన సంప్రదాయ వస్తువు అని చెప్పొచ్చు. అక్కడి ప్రజలు ఉన్ని దుస్తులైన ఫెరాన్ ధరించి దాని లోపల కాంగ్రీని ఉంచి చలి నుంచి రక్షణ పొందుతారు. డిసెంబర్ చివర్లో ప్రారంభమయ్యే తీవ్రమైన చలికాలంలో కాంగ్రీ వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఇతర ప్రాంతాల వారు కూడా ఈ కాంగ్రీని చూసి ముచ్చటపడుతున్నారు. 15-20 ఏళ్లుగా కశ్మీర్‌కు వస్తున్న ఒక వలస కార్మికుడు ఇలాంటి కాంగ్రీని మునుపెన్నడూ చూడలేదని చెప్పారు. దీన్ని కొనుగోలు చేసి ఉత్తర్‌ప్రదేశ్‌లోని తన ఇంటికి తీసుకెళ్లి అక్కడ ఊళ్లో తన బంధువులకు చూపిస్తానని చెప్పడం విశేషం. ఈ చెక్క కాంగ్రీలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయని, అలా ఎన్నో ఆర్డర్లు వస్తున్నాయని జాహిద్ స్నేహితుడు రిహాన్ అహ్మద్ చెబుతున్నారు. యువత కేవలం ఉద్యోగాల కోసమే ఎదురుచూడకుండా ఇలాంటి వినూత్న ఆలోచనలతో అవకాశాల్ని సృష్టించుకోవాలని సూచించారు.

సమాచారం ఇవ్వడంలో జిల్లా అధికారుల తీవ్ర నిర్లక్ష్యం

- నవంబర్ 16న హైదరాబాద్‌లోని కమిషన్ కోర్టు హాల్-1లో విచారణ
- కమిషన్ సమన్లపై స్పందించిన ఆర్టీఐ పిటిషనర్ సయ్యద్ షా హుస్సేని

పరిగి, (తెలంగాణ డైలీ న్యూస్): ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం కోసం సమాచార హక్కు చట్టం -2005) ద్వారా దాఖలు చేసిన దరఖాస్తులను వికారాబాద్ జిల్లా అధికారులు నిర్లక్ష్యం చేయడంపై తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ తీవ్రంగా స్పందించింది.


TELANGANA INFORMATION COMMISSION
(Under Right to Information Act, 2005)
Samachara Hakku Bhavan, Mojam Jahi Market,
Hyderabad – 500 001 - Phone: 040-24746667 (OFF)

NOTICE

No.22286/SIC-PVSR/2026 Date:05-11-2026

Ref:- 1. 6(1) Application dated 15-6-2026 filed before the PIO.
2. 19(1) 1st Appeal dated 15-8-2026 filed before the 1st Appellate Authority.

Whereas Sri SYED SHAH MOHAMMED HUSSAINI has filed an appeal u/s 19(7) of the RTI Act, before this Commission against the Public Authority; and whereas the said appeal is posted for hearing on the 16th day of November, 2026 at 10.00 a.m.

A. The Respondents are hereby directed to appear in person before the Commission, in Court Hall No.1 in Room No.GF-2 at Ground floor at 10.00 a.m. on the 16th day of November, 2026 along with written affidavits containing:
(i) the action taken (point wise)on 6(1) application / 19(1) appeal.
(ii) copies of information furnished to the appellant and proof of dispatch / receipt / acknowledgement by the appellant.
(iii) point wise counter on the 2nd appeal along with enclosed affidavit duly filled in all respects; and
(iv) the Respondent shall produce a copy of the 4(1) (b) data for the perusal of State Information Commission.
(v) download a copy of the affidavit from https://tgic.telangana.gov.in/, fill it out duly, and bring it for submission before the Commission.

B. The Appellant to attend the hearing on the said date and time along with affidavits containing the:
(i) points for which information is not furnished; and
(ii). Points for which information furnished is unsatisfactory / incorrect / false giving complete justification in support of his claim.
(iii) download a copy of the affidavit from https://tgic.telangana.gov.in/, fill it out duly, and bring it for submission before the Commission.
(iv). The Appellant should bring with him all the connected records, such as, 6(1) application, 19(1) application, copy of the information furnished by the PIO, if any, etc.

All Appeals will be decided on the basis of material placed before the Commission and as per the merits of the case.
Given under the seal of the Telangana Information Commission on this, the 05th day of November, 2026.
Encl:- (i). 6(1) application; (ii). Blank Affidavit form.

// BY ORDER //
PS to SIC-PVSR

To
Appellant
Sri SYED SHAH MOHAMMED HUSSAINI, H.No.2-111, Mujahidpur Village, Kulkacherla Mandal, Vikarabad District-501502.

Respondent:
1) The Public Information Officer (U/RTI Act,2005)
O/o. the District Collector, Vikarabad district
2) The First Appellate Authority (U/RTI Act, 2005)
O/o. the District Panchayat Officer, Vikarabad District.

Copy to: 1. 6(1) application was transferred to some other PIO U/s. 6(3) of the RTI Act, 2005 and submitted by the PIO mentioned above, to the deemed PIO for the said date and time.



పిటిషనర్ అప్పీలును స్వీకరించిన కమిషన్, ఈ కేసు (నెం: 2286/ఎస్ ఐ సి. పి వి ఎస్ ఆర్/2026) విచారణకు రావాలని సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసింది. ఈ ఏడాది జూన్ 15న పిటిషనర్ వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రజా సమాచార అధికారి కి ఆర్టీఐ దరఖాస్తును సమర్పించారు. చట్టంలోని సెక్షన్ 6(3) ప్రకారం ఈ దరఖాస్తును సంబంధిత ఏడు శాఖలకు (జిల్లా పంచాయతీ అధికారి, కుల్కచర్ల ఎంపీడీవో, వికారాబాద్ ఆర్డీవో, జిల్లా రెవెన్యూ అధికారి, కుల్కచర్ల తహసీల్దార్, జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా ఎస్పీ కార్యాలయం) బదిలీ చేశారు. అయితే, ఈ ఏడు శాఖల అధికారులు గడువులోగా సమాచారం అందించకపోవడంతో పిటిషనర్ మొదటి అప్పీల్‌ను ఆశ్రయించారు. విచారణ జరిపిన జిల్లా రెవెన్యూ అధికారి ఏడు రోజుల్లోగా సమాచారం ఇవ్వాలని ఆదేశించినప్పటికీ... కుల్కచర్ల తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల అధికారులు ఆ ఉత్తర్వులను కూడా లెక్కచేయలేదు. ఇతర శాఖల నుంచి కూడా సరైన స్పందన రాకపోవ డంతో పిటిషనర్ సెక్షన్ 19(3) కింద రాష్ట్ర సమాచార కమిషన్‌కు రెండో అప్పీల్ చేశారు.

- నవంబర్ 16న కమిషన్ ఎదుట విచారణ

ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన కమిషన్, నవంబర్ 5న సమన్లు జారీ చేసింది. హైదరాబాద్‌లోని రాష్ట్ర సమాచార కమిషన్ కోర్టు హాల్-1లో నవంబర్ 16న ఉదయం 10:00 గంటలకు విచారణకు హాజరుకావాలని స్పష్టం చేసింది. సమాచార దరఖాస్తుపై తీసుకున్న చర్యలు, పాయింట్‌వైజ్ వివరణలు, రికార్డులతో పిఐవోలు మరియు మొదటి అప్పీలేట్ అథారిటీలు స్వయంగా హాజరుకావాలని ఆదేశించింది.

- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

ఈ సందర్భంగా 'హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్' వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మహమ్మద్ హుస్సేని మాట్లాడుతూ... "నవంబర్ 16న జరిగే విచారణకు అధికారుల నిర్లక్ష్యానికి సంబంధించిన పూర్తి ఆధారాలతో హాజరవుతాం. డిఆర్ఓ ఆదేశాలను సైతం ధిక్కరించిన అధికారులపై సెక్షన్ 20 ప్రకారం జరిమానా విధించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కమిషన్‌ను కోరతాం. సమాచారం పొందడం పౌరుల చట్టబద్ధమైన హక్కు, జవాబుదారీతనంతో వ్యవహరించడం అధికారుల బాధ్యత" అని పేర్కొన్నారు.

ఘనంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు..





పరిగి, నవంబర్ 12 (తెలంగాణ డైలీ న్యూస్) : పరిగి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి ఆయనకు శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రవీణ్ కుమార్ రెడ్డి చేస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ?ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలోని విద్యాసంస్థల్లో మూవీ ప్రమోషన్లు బ్యాన్?! - కొత్త మార్గదర్శకాలకు సర్కారు సమాయత్తం



రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో సినిమా ప్రమోషన్లు, ప్రైవేట్ కార్యక్రమాలను నిషేధించేందుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇటీవల కొన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు సినిమా ప్రమోషన్లు, ఇతర ప్రైవేట్ కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థుల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నాయి. కొద్ది రోజుల కిందట ఓ ప్రైవేట్ విశ్వవిద్యాలయంలో సినిమా ప్రమోషన్ కార్యక్రమం నిర్వహించారు. మరో ఇంజినీరింగ్ కళాశాలలో దాండియా వేడుక నిర్వహించగా, తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోవడంతోపాటు పదుల సంఖ్యలో గాయాలపాలయ్యారు. ఈ తరహా ఘటనలను కట్టడి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.ముసాయిదా రూపొందించిన విద్యామండలి ఛైర్మన్విద్యాసంస్థల్లో ఎలాంటి కార్యక్రమాలను అనుమతించొచ్చు, ఏయే ఈవెంట్స్?ను నిషేధించాలనే అంశంపై సమగ్ర అధ్యయనం చేయాలని విద్యాశాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం. విద్యాసంస్థల ప్రాంగణాలు కేవలం విద్య, క్రీడా సంబంధిత కార్యకలాపాలకు మాత్రమే వినియోగించాలని, సినిమా ప్రమోషన్లు లేదా ఇతర వాణిజ్య కార్యక్రమాల కోసం ఉపయోగించకూడదని భావిస్తున్నట్లు తెలుస్తోంది. చిన్నపాటి కార్యక్రమాలైతే ఇబ్బంది లేదని, వందల సంఖ్యలో బయటి నుంచి ఇతరులు సైతం గుమిగూడే కార్యక్రమాల పట్ల యాజమాన్యాలు తగు జాగ్రత్తలు పాటించాలని సర్కారు సూచించినట్లు తెలుస్తోంది.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రతపై చట్టం చేయాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి ముసాయిదాను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించారు. త్వరలోనే దీనిపై అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని సమాచారం.ఇటీవల జరిగిన ప్రమాదంలో విద్యార్థిని మృతికొద్ది రోజుల కిందట హైదరాబాద్? నగరంలోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్? కళాశాలలో దాండియా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెయ్యిమందికి పైగా విద్యార్థులు హాజరుకాగా, దాండియా అలంకరణ కోసం కళాశాల ప్రాంగణంలో లైటింగ్ ట్రస్ ఏర్పాటు చేశారు. అమ్మాయిలు, అబ్బాయిలకు వేర్వేరుగానే విభాగాలు ఏర్పాటు చేశారు. అయితే వేడుకలు మొదలుపెట్టిన కొద్దిసేపటికే ఈదురుగాలులు వీచాయి. దీంతో రాత్రి 7.30 నుంచి 7.45 గంటల సమయంలో అమ్మాయిల కోసం ఏర్పాటు చేసిన ట్రస్ ఒక్కసారిగా కూలిపడింది.నృత్యాల కోసం ఏర్పాటు చేసిన సౌండ్? సిస్టమ్? కారణంగా తొలుత ఏం జరిగిందో అక్కడున్న వారికి అర్థం కాలేదు. పదుల సంఖ్యలో విద్యార్థులు లైటింగ్ స్తంభాల కింద పడి సాయం కోసం హాహాకారాలు చేశారు. దీంతో ఇతర విద్యార్థులు తేరుకొని వారిని బయటికి తీయగా, అప్పటికే పలువురు స్పృహ కోల్పోయారు. వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతిచెందిన విద్యార్థిని కవల సోదరి కూడా అదే కళాశాలలో చదువుతోంది. ఆమెకు కూడా గాయాలయ్యాయి.

ఎవరికీ అనుమానం రాదనుకున్నారు - ఒంటిపై ఆభరణాల కోసం హతమార్చారు



కరీంనగర్ జిల్లా: వారిద్దరిదీ ఒకే ఊరు. పిల్లలంతా ఎవరికి వారుగా స్థిరపడటంతో ఒంటరిగా వృద్ధాప్య జీవితం గడుపుతున్నారు. అదేంటో కానీ ఆ వృద్ధ మహిళలిద్దరూ మూడు నెలల వ్యవధిలో కాలం చేశారు. అనూహ్యంగా ఇద్దరూ ఒకే విధంగా చనిపోయారు. మొదట ఓ వృద్ధురాలు చనిపోతే సహజమరణంగా భావించినా, రెండోసారి మరొకరు అదే విధంగా చనిపోవడం ఎందుకో కుటుంబ సభ్యులకు అనుమానాన్ని రేకెత్తించింది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి.బంగారు, వెండి ఆభరణాల కోసమే హత్యలుకరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ వచ్చనూరులో జరిగిన ఇద్దరు వృద్ధురాళ్ల మరణాల వెనుక దాగిన మిస్టరీ వీడింది. అక్టోబర్ 31న జరిగిన ఓ హత్య కేసును విచారణ చేసిన పోలీసులు, ఆగస్టు 16న మృతి చెందిన మరో వృద్ధురాలిది కూడా హత్యేనని తేల్చారు. వీరి ఒంటిపై ఉన్న బంగారు, వెండి ఆభరణాల కోసమే ఈ హత్యలు జరిగినట్లు విచారణలో తేలింది. వృద్ధులు చనిపోతే ఎవ్వరూ అనుమానించరని నిందితులు పక్కా స్కెచ్‌తో ఆయుధాలు ఉపయోగించకుండా ఊపిరి ఆడకుండా చేసి సహజమరణంలా చిత్రీకరించారు. కానీ వరుసగా కేవలం మూడు నెలల వ్యవధిలో ఇద్దరూ ఒకే విధంగా మృతి చెందడంతో కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. చివరకు వారి అనుమానమే నిజమైంది.వృద్ధురాళ్లకు ఊపిరాడకుండా చేసివచ్చనూరు గ్రామంలో నివాసముంటున్న ఉప్పులేటి లక్ష్మి పిల్లలంతా ఎవరికి వారుగా ఉండటంతో ఇంట్లో ఒంటరిగా ఉంటోంది. అక్టోబర్ 31న అనుమానస్పద స్థితిలో మృతిచెందింది. 80 ఏడా అదే విధంగా చనిపోయింది. దీంతో కుటుంబసభ్యులు లక్ష్మీ మరణంపై అనుమానం వ్యక్తం చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు మృతురాలి కాల్ డేటా ఆధారంగా నిందితుడు మద్దూరి సాయిగా గుర్తించారు. తన ఆర్థిక ఇబ్బందులను తొలగించుకునేందుకు సాయి తన సహచరులతో కలిసి సొమ్ము చేసుకున్నాడు. మొదటి హత్యతో ఎవరికీ అనుమానం రాకపోవడంతో నిందితులు మరో నేరానికి పథకం వేసి ఉప్పులేటి లక్ష్మి ఇంట్లోకి చొరబడి ఆమెకు ఊపిరాడకుండా చేసి చంపారు. ఆమె వద్ద నుంచి వెండి కడియాలు, బంగారు గొలుసు, చెవి కమ్మలను అపహరించారు. ఇది కూడా మొదటి కేసులాగే అవుతుందని నిందితులు భావించారు. కానీ పోలీసుల ఎంట్రీతో సీన్‌రివర్స్ అయ్యింది. ఫలితంగా ఒక కేసు దర్యాప్తు కోసం వచ్చిన పోలీసులు రెండు హత్యల మిస్టరీని ఛేదించారు.ఆభరణాలను పలు చోట్ల విక్రయించిచోరీ చేసిన సొత్తును నిందితులు కొంత కరీంనగర్‌లో, మరికొంత హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో విక్రయించినట్లు విచారణలో పోలీసులు గుర్తించారు. అలుగునూర్ చౌరస్తా వద్ద వాహన తనిఖీల్లో నిందితులు సాయి, కిన్నెర రాజును అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారు ఇచ్చిన సమాచారంతో పవన్, ఎల్కతుర్తి రాజులను అరెస్ట్ చేసి పరారీ ఉన్న మణికంఠ కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు."ఈ కేసులో ప్రధాన నిందితుడు సాయి, మరో ఇద్దరితో కలిసి వృద్ధురాలిని హత్య చేసేందుకు పథకం రచించాడు. మరో ఇద్దరు ఆభరణాలు విక్రయించేందుకు సాయం చేశారు. వృద్ధులను హతమార్చి, ఆభరణాలను అపహరించి వాటిని అమ్మి సొమ్ము చేసుకున్నారు. ఇదే నేపథ్యంలో గతంలో ఉప్పులేటి బూదమ్మ (103)ను హత్య చేశారు. నిందితులంతా నిరుద్యోగులు, అవసరాల కోసం అప్పులు చేస్తున్నారు. వీటిని తీర్చేందుకు ఈ తరహా హత్యలకు పాల్పడుతున్నారు. నిందితులపై కుటుంబ పర్యవేక్షణ కరవైంది దీంతో నేరాలకు పాల్పడుతున్నారు"

కాంగ్రెస్ నిర్లక్ష్యానికి ఎండిన పంటలు.

- రేవంత్ రెడ్డి మార్క్ పాలన అంటే వలసలేనా
- రైతులను ఆదుకోకుంటే ఉద్యమం తప్పదు..
- రాజకీయ కక్షతోనే పాలమూరు-రంగారెడ్డి నిలిపివేత...
- ఎండిపోయిన పంటలను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు





గండీడ్, / మహమ్మదాబాద్, నవంబర్ 12 (తెలంగాణ డైలీ న్యూస్) :
మహబూబ్ నగర్ జిల్లా గండీడ్, మహమ్మదాబాద్, హన్వాడ మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో సాగునీరు అందక ఎండిపోయిన వరి పంటలను బిఆర్ఎస్ నాయకులు క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పంట పొలాలను సందర్శించి, నీరు అందక దెబ్బతిన్న పంటలను చూసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులతో వారు నేరుగా మాట్లాడి వారి సమస్యలను, ఆవేదనను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో సాగునీరు విడుదల చేయకుండా రైతాంగాన్ని దగా చేసిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వారు తీవ్ర స్థాయిలో ఆరోపణలు, విమర్శలు గుప్పించారు.?ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, రైతుల పట్ల ఉన్న అనాలోచిత విధానాల వల్లే ఇవాళ వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని మండిపడ్డారు. కేసీఆర్ పది సంవత్సరాల పాలనలో తెలంగాణ పచ్చని పంటలతో అలారారిందని, ఎండకాలంలో కూడా జలాశయాలు నీటితో కళకళలాడాయని గుర్తుచేశారు. ఆ నాడు రైతులను రాజును చేసి, వలస వెళ్లిన వారిని తిరిగి సొంత ఊళ్లకు రప్పించి వ్యవసాయం వైపు మొగ్గు చూపేలా చేశామని పేర్కొన్నారు. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే మళ్లీ పాత రోజులు దాపురించాయని, గ్రామీణ ప్రాంతాల నుండి బతుకుదెరువు కోసం రైతులు, కూలీలు వలస బాట పట్టేలా కాంగ్రెస్ పాలన తయారైందని తీవ్రంగా విమర్శించారు.

- కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు - నవీన్ రెడ్డి

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం అంటూ సాకులు చెబుతూ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ, ఇతర రాష్ట్రాల్లో వర్షాలు పడినప్పుడు వచ్చే వరద నీటిని ఒడిసిపట్టేలా మునుపటి ప్రభుత్వం రిజర్వాయర్ల నిర్మాణాలను పూర్తి చేసిందని వివరించారు. సిద్ధంగా ఉన్న రిజర్వాయర్ల నుండి నీటిని విడుదల చేసి పంటలను కాపాడటంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలకులు పగటిపూట రాజకీయాలు తప్ప, రైతుల పంట పొలాలకు నీరిచ్చే ఆలోచన చేయడం లేదని ఘాటుగా విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎండిపోయిన పంటలకు ఎకరానికి రూ. 25,000 చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల తరపున బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై రేవంత్ సవతి తల్లి ప్రేమ - మహేష్ రెడ్డి

పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న సవతి తల్లి ప్రేమను తప్పుపట్టారు. మునుపటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు దాదాపు తొంభై శాతం పూర్తయ్యాయని స్పష్టం చేశారు. మిగిలిన కేవలం పది శాతం పనులను పూర్తి చేసి ఉంటే, ఈ పాటికి కాలువల ద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరు సమృద్ధిగా అందేదని తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులతో బిఆర్ఎస్ తెచ్చిన ప్రాజెక్టులకు పేరు వస్తుందనే దుర్బుద్ధితో పాత టెండర్లను రద్దు చేసి పనులను మూలన పడేసిందని ఆరోపించారు. ప్రభుత్వం చేసిన ఈ చారిత్రక తప్పిదం వల్లే ఈ రోజు పాలమూరు రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రాల పాలకులు ఎక్కడో ఎనిమిది వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పం ప్రాంతానికి కూడా నీటిని తీసుకెళ్లగలిగారని గుర్తుచేశారు. కానీ మన పాలమూరు ప్రాంతానికి చెందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి కూడా, కేవలం ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న మన పొలాలకు నీళ్లు నింపుకోలేకపోవడం పరిపాలనా రాహిత్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఇది ప్రభుత్వ చేతకానితనానికి అద్దం పడుతోందని దుయ్యబట్టారు. ?రాబోయే రెండేళ్లలో బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని, కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ తెలంగాణ రైతాంగానికి మంచి రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పాలమూరు ప్రాంతానికి శాశ్వతంగా కరువు తీర్చి, కాలువల ద్వారా ప్రతి పొలానికి నీరందిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేదలకు సీఎం సహాయనిధి వరం

16 మంది లబ్ధిదారులకు రూ.7.53 లక్షల చెక్కులు పంపిణీ చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ, నవంబర్ 11 (సుదీక్ష న్యూస్): పే
ద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి () ఆపన్నహస్తంగా నిలుస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య ఖర్చులు భరించలేని నిరుపేదలకు ఈ పథకం ఎంతో భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు.బుధవారం హనుమకొండలోని కనకదుర్గ కాలనీలో ఉన్న ఎంపీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన 16 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.7,53,000 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఎంపీ డాక్టర్ కడియం కావ్య పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటోందన్నారు. అర్హులైన బాధితులు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంటే నిబంధనల ప్రకారం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని అన్నారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.

ఓటరు జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి,



నాగర్ కర్నూల్: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందని, ఇందులో భాగంగా బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్ బి. చెన్నయ్యతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు, ఓటరు జాబితా సవరణ, పేర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా వివరించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములై, అవసరమైన సూచనలు, అభ్యంతరాలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ....., ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చేర్పులకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా అభ్యంతరాలు, క్లెయిమ్‌లు సమర్పించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సమయంలో అందిన ప్రతి అభ్యంతరాన్ని, క్లెయిమ్‌ను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.అలాగే అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణతో పాటు వాటి పరిశీలన, పరిష్కార ప్రక్రియ పూర్తయిన అనంతరం తదుపరి దశలో కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే వారి నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా తయారీలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి, నిబంధనల అమలు అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, డిసెంబర్ 30న తుది ఓటరు జాబితా ప్రచురణకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేందుకు అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎండి హుస్సేన్ , బాలకృష్ణ, ఎండి హబీబ్, పర్వతాలు, రాజేందర్, వెంకటయ్య, ఎన్నికల విభాగం సూపరిండెంట్ రవి కుమార్, ఎన్నికల డిటి కల్పన సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

గురువారం, నవంబర్ 12, 2026
తెలంగాణ డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు తెలుగు దినపత్రిక

సర్వే సమయంలో ఊరెళ్లిన వారి ఓట్ల రద్దు! - డిక్లరేషన్ ఫారంపై సంతకం లేదంటూ లక్షల అర్జీలపై వేటు

హైదరాబాద్ :తల్లి మరణించడంతో ఊరికెళ్లిన ఓ కుటుంబంలో 10 ఓట్లు రద్దయ్యాయి. వివాహ వేడుక కోసం బంధువుల గ్రామానికెళ్లిన మరో కుటుంబంలోని అందరి పేర్లను ఓటర్ల జాబితా నుంచి పూర్తిగా తొలగించారు. హైదరాబాద్?లో ఎస్ ఐఆర్ ప్రక్రియలో భాగంగా నిర్దిష్ట గడువులోపు ఎన్యూమరేషన్ పత్రాలను సమర్పించలేక ఇలా ఓటు హక్కు కోల్పోయిన బాధితులు కోకొల్లలుగా దర్శనమిస్తున్నారు.ఈ లోపాలను సరిదిద్దడం కోసం అధికారులు తిరిగి ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రయత్నిస్తున్నా, డిక్లరేషన్ ఫారానికి సంబంధించిన సమస్యల కారణంగా ఆ ప్రయత్నాలూ ఫలించడం లేదు. 'నేను మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను' అని డిక్లరేషన్ ఫారంపై సంతకం పెడితే, చట్టప్రకారం తప్పుచేసినట్లే అవుతుందని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వేలాది ఓటు నమోదు దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నా యి.పలువురు ఓటర్ల తొలగింపు కథనాలివీభోలక్‌పూర్‌లో నివసించే సాయిబాబా కుటుంబంలో ఎస్‌ఐఆర్?కు ముందు 11 మంది ఓటర్లు ఉండేవి. అయితే ఓటరు సర్వే తర్వాత ఒక్కరి పేరు మాత్రమే జాబితాలో మిగిలింది. అధికారులు ఇచ్చిన ఎన్యూ మరేషన్ పత్రాల్లో వివరాలు రాసి, తిరిగి సమర్పించే సమయానికి సాయిబాబా తల్లి మరణించారు. దీంతో అతని కుటుంబమంతా నగరం నుంచి సిద్దిపేటకు వెళ్లాల్సి వచ్చింది. తిరిగొచ్చేసరికి ఎన్యూమరేషన్ పత్రాలను స్వీకరించే గడువు ముగిసింది. దీంతో ముసాయిదా ఓటర్ల జాబితాలో అతని కుటుంబంలోని ఓట్లన్నీ రద్దయ్యాయి.పాత రామంతాపూర్‌కు చెందిన రాజు, అతని భార్య ఓటర్ సర్వే జరిగే సమయంలో వ్యక్తిగత కారణాలతో తమ



సొంతూరికి వెళ్లారు. తిరిగొచ్చిన తర్వాత ఎన్యూమరేషన్ పత్రాలను ఇచ్చేందుకు వెళ్లగా, గడువు ముగిసిందన్నారు. దీంతో వారిద్దరి ఓట్లు రద్దయ్యాయి.మలక్‌పేటలో నివసించే ఓ ప్రభుత్వ ఉద్యోగి కుటుంబంలో 10 ఓట్లుండగా, పలు కారణాల వల్ల ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగివ్వడానికి ఆలస్యమైంది. దీంతో అందరి ఓట్లు రద్దయ్యాయి."నా వయస్సు 70 ఏళ్లు. ఎన్టీఆర్ పార్టీని స్థాపించినప్పటి నుంచి నేను ఓటు వేస్తూనే ఉన్నాను. సర్వే సమయంలో నా ఓటు రద్దయింది. దాన్ని పునరుద్ధరించుకోవ డానికి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాను. ఆధార్ కార్డును కూడా సాక్ష్యంగా అంగీకరించడం లేదు. ఇన్నాళ్లూ ఓటు వేసిన నేను, ఇంకా బతికే ఉన్నా చనిపోయిన వ్యక్తిగా పరిగణిస్తున్నట్లు ఉంది" - షేక్ మహబూబ్, భోలక్‌పూర్‌మేం తప్పు డు ద్రువీకరణ ఎందుకివ్వాలి ఓటరు నమోదు కోసం ఫారం-6లో దరఖాస్తుదారులు తమ వివరాలు నింపి, ఫొటోను జత చేసి, చివరలో సంతకం చేయాల్సి ఉంటుంది. ఈ ఫారంతో పాటు మరో పత్రంపైనా సంతకం చేయాల్సి ఉంటుంది. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల ఓట్ల వివరాలు నమోదు చేయాలి. లేదంటే ఎన్నికల సంఘం నిర్దేశించిన 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి జత చేయాలి. వీటితో పాటు "నేను తొలిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను" అని పేర్కొంటూ చివర్లో డిక్లరేషన్ ఫారంపై సంతకం పెట్టాలి. ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగివ్వకపోవ డం, తల్లిదండ్రులు లేదా పూర్వీకుల ఓట్లతో మ్యాపింగ్ చేసుకోకపోవడం లేదా బీఎల్వోల నిర్లక్ష్యం వంటి కారణాలతో ఓటు హక్కు కోల్పోయిన బాధితులు డిక్లరేషన్ ఫారంపై సంతకం చేయడానికి అభ్యంతరం తెలుపుతున్నారు. తమ ఓట్లు రద్దు చేస్తే, తిరిగి నమోదు చేసుకోవడానికి తామెందుకు తప్పుడు ద్రువీకరణ ఇవ్వాలని ప్రశ్నిస్తున్నారు. ఎస్‌ఐఆర్‌కు ముందు హైదరాబాద్ మహానగర ఓటరు జాబితాలో 1,14,15,542 ఓటర్లుండగా, ముసాయిదా జాబితాలో ఆ సంఖ్య 71,15,441గా నమోదైంది.

తెలంగాణ కాంగ్రెస్‌లో మీడియా నియామకాలపై చామల క్లారిటీ.. త్వరలోనే కొత్త జాబితా



హైదరాబాద్, నవంబర్ 11: టీపీసీసీ మీడియా అండ్ పబ్లిసిటీ వింగ్ చైర్మన్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విడుదల చేసిన 20 మంది మీడియా ప్యానలిస్టులు, కోఆర్డినేటర్లు, అధికార ప్రతినిధుల నియామకాలను తెలంగాణ కాంగ్రెస్ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈ అంశం టీ.కాంగ్రెస్‌లో తీవ్ర గందరగోళానికి దారి తీసింది. దీనిపై తాజాగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ.. వివరణ ఇచ్చారు.(బుధవారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తో తనకు ఎలాంటి గ్యాప్ లేదని స్పష్టం చేశారు. ఇద్దరం కలిసే జాబితాను తయారు చేసినట్లు చెప్పుకొచ్చారు. అయితే చిన్న టెక్నికల్ ప్రాబ్లం వల్ల లిస్ట్ ఆగిపోయిందని వివరించారు. లిస్ట్ ఏమీ ఆగిపోదని.. ఇంకొన్ని పేర్లు కలిపి కొత్త జాబితాను విడుదల చేస్తామన్నారు. రెండు, మూడు రోజుల్లో కొత్త లిస్ట్‌ను ప్రకటించనున్నట్లు ఎంపీ తెలిపారు.మంచి చేసే ఓర్చుకోలేని వాళ్లు ఉంటారని ఎంపీ వ్యాఖ్యానించారు. కొంత మంది ఎమ్మెల్యేలు కాల్ చేసింది నిజమే అని.. పని చేసే వాళ్లకు పదవులు ఇస్తున్నప్పుడు ఎమ్మెల్యేలు అడ్డుకోవద్దని సూచించారు. ఎమ్మెల్యేలు పరిస్థితిని అర్థం చేసుకోవాలన్నారు. కొందరు ఎమ్మెల్యేలు అభద్రతతో టెన్షన్ పడినట్లు తెలిపారు. వాళ్లకు తెలియకుండా లిస్ట్ ఇచ్చామని కొందరు ఎమ్మెల్యేలు ఫోన్ చేశారన్నారు. ఎమ్మెల్యేలు లీడర్లను తయారు చేయాలన్నారు. సామ రామ్మోహన్ పెట్టిన టాలెంట్ టెస్ట్ గురించి తనకు చెప్పలేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ హౌస్ అరెస్ట్

హైదరాబాద్ :తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హనుమకొండ పర్యటన నేపథ్యంలో పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత దాస్యం వినయ్ భాస్కర్‌ను ఈ ఉదయం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. హనుమకొండ వడ్డేపల్లిలోని ఆయన నివాసానికి చేరుకున్న పోలీసు లు, ఆయన బయటకు రాకుండా నిర్బంధించారు.కాజీపేట పరిధిలోని వైఎస్సార్ నగర్ నివాసితులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలనే డిమాండ్‌పై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వకపోతే, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటనను అడ్డుకుంటామని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. ఈ క్రమంలో వినయ్ భాస్కర్ స్పందిస్తూ... "వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు న్యాయం చేయకపోతే భట్టి పర్యటన అడ్డుకుంటాం. పట్టాలపై స్పష్టమైన ప్రకటన చేయాలి.. లేదంటే నిరసన తప్పదు" అని స్పష్టం చేశారు.ఈ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు పోలీసులు అప్రమత్తమయ్యారు. వినయ్ భాస్కర్ ఇంటి వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, స్థానికంగా ఉన్న పలువురు బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తలను కూడా ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారు.



22ఏ చిక్కులు - యజమానుల తిప్పలు (యూఎల్‌సీ) రిజిస్ట్రేషన్లను తిరస్కరిస్తున్న అధికారులు

హైదరాబాద్ :నిషేధిత భూముల జాబితా (22ఏ)లో చేరిన స్థిరాస్తులకు ఎన్ని రకాలుగా ప్రయత్నించినా విముక్తి లభించడం లేదు. అర్బన్ ల్యాండ్ సీలింగ్, అసైన్డ్, వక్ఫ్, భూదాన్, దేవాదాయ తదితర భూములుగా నమోదైన ప్రైవేట్ స్థలాల సమస్యను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్ 24న ప్రత్యేకంగా మెమో నంబర్ 47934ను జారీ చేసింది. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం కోసమే ఈ మెమో జారీ చేశారు.కానీ కొత్తగా అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్?సీ) కింద ఉన్నాయని వెలుగు చూస్తున్న స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లు ఆగిపోతున్నాయి. ప్రభుత్వం వద్ద వివిధ పద్ధతుల్లో కొనుగోలు చేసినవి, వేలం పాట తర్వాత లే అవుట్లుగా మారినవి, హెచ్ఎండీఏ లే అవుట్లు చేసి విక్రయించినవి, వివిధ జీవోలతో క్రమబద్ధీకరణ అయిన స్థలాలు, ఒకే సర్వే నంబరులో ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలు ఉన్నవి, కోర్టు ఉత్తర్వులతో రిజిస్ట్రేషన్లు జరిగిన స్థలాలు ఇలాంటి స్థిరాస్తుల సర్వే నంబర్లు 22ఏ నుంచి తీసేయకపోవడంతో యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రిజిస్ట్రేషన్ తిరస్కరిస్తున్న అధికారులువిక్రయానికో, కుదువ పెట్టడానికో రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లేదాకా వారి ఆస్తి నిషేధిత జాబితాలో ఉందన్న విషయం చాలా మందికి తెలియడం లేదు. ప్రభుత్వం మెమో జారీ చేసినా, అది పాత



దరఖాస్తులకేసంటూ సబ్ రిజిస్ట్రార్లు సున్నితంగా తిరస్కరిస్తున్నారు. మీ ఆస్తిని రీ సర్వే చేయించుకుని రావాలని సూచిస్తున్నారు.సర్వేకు దరఖాస్తు చేస్తే చాలా రోజులు పడుతోందని యజమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. యూఎల్‌సీ జాబితా నుంచి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 2600 ఎకరాల వరకు విస్తీర్ణాన్ని తీసివేయాల్సి ఉంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోనూ యూఎల్‌సీ సమస్యలు భారీగా ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని వల్లభ్‌నగర్, అల్వాల్, శేరిలింగంపల్లి, రామంతాపూర్, మణికొండ, మాదాపూర్, కాప్రా తదితర ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలు ఉన్నాయి.నిబంధనలు లేవంటూహైదరాబాద్ మణికొండలో సర్వే నంబర్ 70లో ఉన్న తమ ప్లాట్ విక్రయ రిజిస్ట్రేషన్ కోసం ఆ యజమాని ప్రయత్నిస్తే అది అర్బన్ ల్యాండ్? సీలింగ్ జాబితాలో ఉందని సబ్ రిజిస్ట్రార్ తిరస్కరించారు. ఎక్కడో ఒక మూల చిన్న విస్తీర్ణం యూఎల్‌సీకి సంబంధించినది ఉండడమే దీనికి కారణంగా చూడొచ్చు. స్థానిక సంస్థల అనుమతి పత్రాలుంటే రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం సెప్టెంబర్ 24న జారీ చేసిన ఉత్తర్వులున్నా కూడా అవి పాత దరఖాస్తులకే వర్తిస్తాయని అధికారులు చెబుతున్నారు. ఆర్డీవోను, కలెక్టర్‌ను సంప్రదించినా ఈ అంశంలో స్పష్టత లేదన్నారని కక్షిదారు ఆవేదన వ్యక్తం చేశారు.' 8 వేలు, ఇంకొన్ని కలిపి దాదాపు 13 వేల దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. కోర్టుల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నాం. ఇవి పూర్తికాగానే కొత్త దరఖాస్తులు తీసుకుంటాం. లాంటి పరిస్థితే ఎదురైంది. రిజిస్ట్రేషన్?కు వెళితే స్థలం ఉన్న సర్వే నంబరు 22ఏ జాబితాలో ఉందని అధికారులు తిరస్కరించారు. హెచ్ఎండీఏ నుంచి స్పష్టతనిస్తూ సర్టిఫికెట్ సమర్పించినా, రీ సర్వే చేయించి సర్టిఫైడ్ కాపీ తీసుకుని రావాలని అధికారులు సూచించారని బాధితుడు వాపోయారు.


మత్తు ముఠాల వెన్నులో వణుకు పుట్టిస్తోన్న 'ఈగల్' - 'ఫాలో ద మనీ'తో రూ.100 కోట్ల ఆస్తుల జప్తు

హైదరాబాద్ :తెలంగాణ ఈగల్ ఫోర్స్ వరుస దాడులతో మత్తు ముఠాలను హడలెత్తిస్తోంది. గ్రాము మత్తు పదార్థం దొరికినా సరే అవి ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఎవరు సప్లై చేశారు? అమ్మేదెవరు? కొనేదెవరు? అని ఇలా అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తూ నిందితులకు ఊపిరి ఆడకుండా చేస్తోంది.దిల్లీ, ముంబయి, ఒడిశా, గోవా, బెంగళూరు తదితర రాష్ట్రాలు, నగరాల్లో వరుసగా ఆపరేషన్లు నిర్వహిస్తూ నిందితుల్ని వేగంగా అరెస్టు చేస్తోంది. తాజాగా ఫతేనగర్‌లో గంజాయి విక్రయిస్తున్న ఓ వృద్ధురాలిని అరెస్టు చేసింది. ఆమె దగ్గర గంజాయి కొనుగోలు చేస్తున్న 70 మందిపై కేసులు నమోదు చేశారు. ఈ ఏడాది దాదాపు 800 మంది మత్తు పదార్థాలు వినియోగించినట్లు గుర్తించారు.బాలానగర్‌లో 10 గ్రాముల గంజాయితో ఒకరు పోలీసులకు పట్టుబడ్డారు. నిందితుడు ఇచ్చిన సమాచారంతో ముగ్గురిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వారి దగ్గర



కొంటున్న 230 మంది పైన పలు సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేశారు. గంజాయి ఒడిశా నుంచి వస్తున్నట్లు విషయం బయటపడింది. ఈగల్ స్పెషల్ టీం అక్కడికి వెళ్లి ఐదుగురిని అరెస్టు చేసి హైదరాబాద్?కు తీసుకువచ్చారు. చిన్న మొత్తంలో స్వాధీనం చేసుకున్న గంజాయి ఆధారంగా 240 మందిపై ఈగల్ అధికారులు కేసు నమోదు చేయడం గమనార్హం.రాజధాని హైదరాబాద్?పై ప్రధాన దృష్టిహైదరాబాద్ కేంద్రంగా డ్రగ్స్ తయారీ, రవాణా జరుగుతున్నట్లు ఈగల్ దర్యాప్తులో బయటపడింది. నిందితులు హైదరాబాద్? నగరంలోని ఖాయిలాపడ్డ ఫ్యాక్టరీల్లో గుట్టుగా డ్రగ్స్ తయారు చేస్తున్నారు. ఇటీవల బీబీనగర్ కేసు దీనికి ఉదాహరణగా చూడొచ్చు. బీబీనగర్‌లో 27.2 కిలోల మెఫిడ్రిన్, 56.98 కిలోల అసిటిన్ లభించడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. దీనిపై దర్యాప్తు ప్రారంభించగా కొండమడుగులోని వేటుకూరి ల్యాబ్స్, మౌలాలిలోని ఎస్ఎం ల్యాబ్స్‌లలో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించి వాటిని మూసేశారు.ఆస్తుల్ని జప్తు చేసినట్లు ఈగల్ అధికారులు తెలిపారు. 171 మంది నిందితుల ఆస్తుల వివరాలు సేకరించాలని ఈగల్ అధికారులు పోలీస్ శాఖలోని పలు యూనిట్లకు లేఖలు పంపారు.

భారీ డిస్కౌంట్లు ఇస్తామంటే నమ్మొద్దు: టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో



హైదరాబాద్, నవంబర్ 11: రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరికలు జారీ చేసింది. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సైబర్ నేరగాళ్లు ముఖ్యంగా నకిలీ ఆన్‌లైన్ ప్రకటనలు, క్రెడిట్, డెబిట్ కార్డుల పేరుతో ఎక్కువగా మోసాలకు పాల్పడుతున్నారని.. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలంటూ సైబర్ సెక్యూరిటీ బ్యూరో.. ప్రజలకు పబ్లిక్ అడ్వైజరీ జారీ చేసింది. సోషల్ మీడియాలో నకిలీ ప్రకటనల పేరుతో.. వల పన్ని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. ఇందుకు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లను వినియోగిస్తున్నట్లు గుర్తించామన్నారు. ముందుగా.. బ్రాండెడ్ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, దుస్తులపై భారీ డిస్కౌంట్లంటూ ప్రకటనలు ఇచ్చి.. అనంతరం డిజిటల్ వాలెట్లు, బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ల ద్వారా డబ్బులు వసూలు చేస్తారని.. ఆ తర్వాత నకిలీ ఆర్డర్ కన్ఫర్మేషన్ పంపి డెలివరీ ఆలస్యమంటూ..డబ్బులు తీసుకున్న తర్వాత బాధితుల ఫోన్ నంబర్లు బ్లాక్ చేయడంతో పాటు.. నకిలీ వెబ్‌సైట్లను కూడా మాయం చేస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ మేరకు వస్తువులు అందకపోవడంతో బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు.

15 ఏళ్ల తర్వాత లంచం కేసులో తీర్పు.. మాజీ సీఐకి ఏడాది జైలు

నిజామాబాద్, నవంబర్11:



జిల్లాలో పోలీస్ శాఖలో సీఐగా విధులు నిర్వహించిన ధారావత్ బాలాజీ.. లంచం కేసులో దోషిగా ట్రయిల్ కోర్టు నిర్ధారించింది. ఈ నేపథ్యంలో అతడికి కోర్టు జైలు శిక్ష విధించింది. 2011లో లంచం డిమాండ్ చేశారనే ఆభియోగంతో అతడిపై ఏసీబీ కేసు నమోదు చేసింది.15 ఏళ్ల తర్వాత ఈ కేసులో కోర్టు తీర్పు వెలువరించింది. ఒక్కో అభియోగంపై ఏడాది కఠిన కారాగార శిక్ష విధించాలని కోర్టు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఏకకాలంలో రెండు శిక్షలు అమలు చేయాలని ఈ సందర్భంగా కోర్టు తెలిపింది.అలాగే ధారావత్ బాలాజీకి రూ.10 వేల జరిమానా కూడా కోర్టు విధించింది. గతంలో డచ్‌పల్లిలో ధారావత్ బాలాజీ సీఐగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ కేసులో బాధితుల నుంచి లంచం డిమాండ్ చేశారు. దీంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు వారు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అతడిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దాంతో ఈ కేసులో సుదీర్ఘ విచారణ తర్వాత మాజీ సీఐకు కోర్టు కఠిన కారాగార శిక్ష విధించింది.

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రభుత్వం భారీ ఏర్పాట్లు - ఈ నెల 20 వరకు రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్:పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన లక్ష్యంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కోసం ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. డిసెంబర్ 7 నుంచి 9 వరకు జరగనున్న సమ్మిట్‌లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. 4 ప్రత్యేక హాళ్లలో 52 రంగాలకు చెందిన సమావేశాలు, ప్రదర్శనలు జరిగేలా ప్రణాళిక చేశారు. సమ్మిట్‌లో తొమ్మిది ప్రధాన ఎక్స్‌పోలు, కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, వ్యాపార ప్రతినిధులు, స్టార్టప్ సంస్థలు, పారిశ్రామిక రంగ నిపుణులు ప్రత్యేక సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రభుత్వం వెల్లడించింది. గతేడాది గ్లోబల్ సమ్మిట్‌తో పోలిస్తే ఈసారి ప్రదర్శన ప్రాంగణాన్ని భారీగా విస్తరిస్తున్నారు.



ఫ్రమ్ ప్లెడ్జ్ టు ప్రొడక్ట్ నినాదంతో సదస్సు కార్యక్రమాలను రూపొందించారు. పెట్టుబడి హామీ, భూమి కేటాయింపు, పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పన, ఉత్పత్తి ఇలా 5 దశల్లో పెట్టుబడి ప్రయాణాన్ని వివరించనున్నారు. ప్రారంభ ప్లీనరీతో పాటు 4 ప్రత్యేక హాళ్లలో 52 రంగాల వారీగా సమావేశాలు జరగనున్నాయి. ఇంజిన్స్ ఆఫ్ తెలంగాణ, ది వైదర్ ఎకానమీ, ది తెలంగాణ స్టాక్, ది సోషల్ సెక్టార్ ఫోరం పేర్లతో ఈ హాళ్లను ఏర్పాటు చేస్తారు. పారిశ్రామికవేత్తలు, మం త్రుల మధ్య ప్రత్యక్ష చర్చలకు సీఈ వో-మంత్రి డీల్ ఫ్లోర్, ప్రభుత్వ-వ్యాపార సంస్థల సమన్వయానికి ప్రత్యేక డెస్క్ అందుబాటులో ఉంటు ంది.విడుదల చేయ నున్నారు. ఆసక్తి ఉన్న స్టార్టప్‌లు, ఆవిష్కర్తలు ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది. రక్షణ రంగానికి పెద్దపీట వేయనున్నారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు వ్యాపార ప్రదర్శనలు నిర్వహించి, 10 నుంచి 13 వరకు ప్రజల సందర్శనకు అవకాశం కల్పిస్తారు. సదస్సు ప్రారంభం రోజు ప్రత్యేక ఏరోబాటిక్ ఎయిర్ షో నిర్వహించనున్నారు. రక్షణ, అంతరిక్షం, ఏరోస్పేస్ రంగాల నుంచి 35, ఆరోగ్య, బయో టెక్నాలజీ, ఔషధ రంగాల నుంచి 30 స్టార్టప్‌లు పాల్గొంటాయి. వ్యవసాయం, ఇంధనం, వైద్యం, విద్య, ప్రజా మౌలిక సదుపాయాల రంగాల్లో వినూత్న ఆలోచనలను ఆహ్వానిస్తున్నారు. యా నిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ రంగాలకు చెందిన ఇండియాజాయ్-2026 కార్యక్రమాన్ని డిసెంబర్ 7 నుంచి 13 వరకు నిర్వహిస్తారు. 300 మంది కూర్చునేలా ఈ-స్పోర్ట్స్ అరేనా ఏర్పాటు చేస్తారు. క్రియేటర్స్ కార్నర్‌ను కామిక్ కాన్‌తో కలిసి నిర్వహించనున్నారు. 60 కంపెనీలు తమ ఉత్పత్తులు, సాంకేతికతను ప్రదర్శించనున్నాయి. తెలంగాణ పెవిలియన్‌లో ఇఖత్, బతుకమ్మ థీమ్‌తో అలంకరణ, ప్రత్యక్ష చేనేత ప్రదర్శన, 360 డిగ్రీల ప్రొజెక్షన్ హాలు, కాకతీయ శిల్పకళ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.


జనరల్ న్యూస్

తండ్రికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఆర్యవీర్ సెహ్వాగ్



భారత క్రికెట్ దిగ్గజం వీరేంద్ర సెహ్వాగ్ కుమారుడు ఆర్యవీర్ సెహ్వాగ్ అండర్-19 ఆసియా కప్‌లో అదరగొట్టాడు. యూఏఈతో జరిగిన కీలక మ్యాచ్‌లో ఏకంగా 160 పరుగులు చేసి తండ్రికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు. మ్యాచ్‌కు ముందు భారీ స్కోరు చేస్తానని మాటిచ్చానని, ఇప్పుడు దాన్ని నెరవేర్చానని చెప్పాడు. అంతేకాదు.. తండ్రి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని వెల్లడించాడుతండ్రికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఆర్యవీర్యూఏఈతో జరిగిన గ్రూప్-ఏ చివరి మ్యాచ్‌లో ఆర్యవీర్ ఆరంభంలో చాలా నెమ్మదిగా ఆడాడు. పిచ్‌పై బంతి కొంత తిరుగుతుండటంతో ఆచితూచి బ్యాటింగ్ చేశాడు. మొదట్లో డాట్ బాల్స్ ఎక్కువైనా వాటి గురించి ఆందోళన చెందలేదని చెప్పాడు. 40 ఓవర్లకు పైగా క్రీజులో ఉండి భారీ స్కోరు చేయాలని ముందే నిర్ణయించుకున్నట్లు వెల్లడించాడు. తన తండ్రికి ఇచ్చిన మాటను నెరవేర్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నాడు.168 బంతుల్లో 160 పరుగులుఆర్యవీర్ తన ఇన్నింగ్స్‌లో 168 బంతులు ఎదుర్కొని 17 ఫోర్లు, 7 సిక్సర్లతో 160 పరుగులు చేశాడు. 131 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న అతడు.. ఆ తర్వాత బ్యాటింగ్ వేగం పెంచాడు. ముఖ్యంగా చివరి 50 పరుగులను వేగంగా సాధించి ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడి పెంచాడు. వికెట్ పడకుండా క్రీజులో నిలబడటంతో పాటు చెత్త బంతులను వదలకుండా శిక్షించాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు కూడా అందుకున్నాడు.వినీత్‌తో కలిసి భారీ భాగస్వామ్యంటాస్ గెలిచిన యూఏఈ తొలుత భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. కెప్టెన్ లక్ష్య రాయ్‌చందానీ 17 పరుగులకే వెనుదిరిగినా.. ఆర్యవీర్ తన ఆటను కొనసాగించాడు. మరో బ్యాటర్ వీకే వినీత్‌తో కలిసి రెండో వికెట్‌కు 193 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు. వినీత్ 69 బంతుల్లో 67 పరుగులు చేశాడు. వీరిద్దరి అద్భుత ఆటతో భారత్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 309 పరుగులు చేసింది.70 పరుగుల తేడాతో గెలిచిన భారత్భారత్ నిర్దేశించిన 310 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో యూఏఈ 239 పరుగులకే ఆలౌటైంది. అహ్మద్ ఖుదాదాద్ 74 పరుగులతో పోరాడగా.. నూరుల్లా అయూబీ 39 పరుగులు చేశాడు. భారత బౌలర్లలో ఇషాన్ సూద్ 37 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. దీంతో భారత్ 70 పరుగుల తేడాతో గెలిచి సెమీఫైనల్‌కు చేరుకుంది. ఇప్పుడు నవంబర్ 12న జరిగే సెమీఫైనల్‌లో అఫ్గానిస్థాన్‌తో తలపడనుంది. పాకిస్థాన్‌తో ఓటమి తర్వాత భారత యువ జట్టు ఈ విజయంతో తిరిగి పుంజుకుంది.

బ్యాంక్ అకౌంట్ ఉన్నవారికి బిగ్ అలర్ట్.. డిసెంబర్ 31 వరకు ఛాన్స్..



బ్యాంక్ ఖాతాదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిగ్ అలర్ట్ జారీ చేసింది. బ్యాంక్ ఖాతాదారులు తప్పనిసరిగా తమ బ్యాంక్ అకౌంట్‌కు కేవైసీ అప్డేట్ పూర్తి చేసుకోవాలని స్పష్టం చేసింది. ఇందుకోసం అక్టోబర్ 21 నుంచి మొదలైన ప్రత్యేక శిబిరాలు డిసెంబర్ 31 వరకు కొనసాగుతాయని తెలిపింది. మీ సమీపంలోని ఏదైనా బ్యాంక్ బ్రాంచ్‌ను సమర్పించి కేవైసీ అప్డేట్ చేసుకోవచ్చని సూచించింది. కేవైసీ అప్డేట్ చేసుకోవడం వల్ల మీ అకౌంట్ యాక్టివ్‌గా ఉంటుందని, బ్యాంకు సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా పొందవచ్చని తెలిపింది. కేవైసీ అప్డేట్ చేసుకోకపోతే అకౌంట్ ఇనాక్టివ్‌గా మారడం వల్ల లావాదేవీలు నిర్వహించలేరని పేర్కొంది.
కేవైసీ అప్డేట్ కోసం అవసరమైన పత్రాలు
-కేవైసీ వివరాల్లో ఎలాంటి మార్పులు లేకపోతే(వ్యక్తిగత వివరాలు) స్వీయ ప్రకటన ద్వారా ప్రక్రియ పూర్తి చేయవచ్చు. ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఇంటర్నెట్, మొబైల్, వాట్సప్ బ్యాంకింగ్, ఏటీఎం, మొబైల్ నెంబర్, ఈమెయిల్ ద్వారా కేవైసీ అప్డేట్ చేసుకోండి
-వ్యక్తిగత వివరాల్లో మార్పులు ఉంటే ఆధార్, ఓటర్ ఐడీ, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, చీ=జు-ూా జాబ్ కార్డ్, జాతీయ జనాభా రిజిష్టరు ద్వారా జారీ చేయబడిన పత్రం సమర్పించి ఆన్‌లైన్‌లో కేవైసీ అప్డేట్ చేయవచ్చు. ఇందుకోససం ఆన్ లైన్ ద్వారా ఆధార్ ఓటీపీ, వీడియో కేవైసీ ప్రక్రియలు పూర్తి చేయాల్సి ఉంటుంది.ఆఫ్‌లైన్‌లో బ్యాంక్ కేవైసీ అప్డేట్ చేసుకోవడం ఎలా..?సమీపంలో మీ బ్యాంక్‌కు సంబంధించిన ఏదైనా బ్రాంచ్‌ను సంప్రదించి అవసరమైన పత్రాలు సమర్పించ డం ద్వారా కేవైసీ అప్డేట్ చేసుకోవచ్చు. ఇక బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్స్(డీజ) ద్వారా కూడా పూర్తి చేన్నెకోవచ్చు.నకిలీ మెస్సేజులు పట్ల జాగ్రత్తమీ బ్యాంక్ కేవైసీ అప్డేట్ చేసుకోండంటూ మీ మొబైల్‌కు వచ్చే నకిలీ మెస్సేజుల పట్ల జాగ్రత్తగా ఉండండి. స్పామ్ లింకులు క్లిక్ చేయడం వల్ల మీ అకౌంట్లోని డబ్బులు కోల్పోయే అవకాశముంది. దీంతో వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని బ్యాంక్ ఖాతాదారులకు ఆర్బీఐ హెచ్చరికలు జారీ చ్ఞసింది.కేవైసీ అప్డేట్ చేయకపోతే ఏమవుతు ంది..?ప్రతీ ఆర్థిక సంవత్సరంలో ఒక్కసారి అయినా కేవైసీ అప్డేట్ చేయాలి. ఒకవేళ పూర్తి చేయకపోతే మీ అకౌంట్ ఇనాక్టివ్ అవుతుంది. దీని వల్ల మీరు ఎలాంటి లావాదేవీలు నిర్వహించలేదు. డబ్బులు జమ చేయడం, విత్ డ్రా చేయడం లాంటివి చేయలేరు. దీని వల్ల మీరు అసౌకర్యానికి గురి కావాల్సి ఉంటుంది. దీంతో కేవైసీ అప్డేట్ చేసుకోవాలని ఆర్బీఐ సూచిస్తోంది. ఇందుకోసం ప్రత్యేక శిబిరాలు కూడా నిర్వహిస్తోంది.

నాలుగో వన్డేకు టీమిండియాలో భారీ మార్పులు.. స్టార్ ప్లేయర్లు దూరం



న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో ఇప్పటికే 2-0 ఆధిక్యంలో ఉన్న టీమిండియా.. నాలుగో మ్యాచ్‌కు ముందు జట్టులో కీలక మార్పులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌తో పాటు పేసర్ అర్ష్‌దీప్ సింగ్ కూడా ఈ మ్యాచ్‌కు అందుబాటులో ఉండటం లేదు. వారి స్థానాల్లో తిలక్ వర్మ, ఇషాన్ కిషన్, కుమార్ కుశాగ్రకు అవకాశం దక్కింది. నాలుగో వన్డేకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.నాలుగో వన్డేకు టీమిండియాలో భారీ మార్పులున్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో టీమిండియా కీలక దశకు చేరుకుంది. ఇప్పటికే 2-0తో ఆధిక్యంలో ఉన్న భారత జట్టు.. నాలుగో, ఐదో వన్డేల కోసం ప్రత్యేక జట్టును ప్రకటించింది. ఈ రెండు మ్యాచ్‌లకు శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, అర్ష్‌దీప్ సింగ్ జట్టులో ఉండరు. వారి స్థానంలో తిలక్ వర్మ, కుమార్ కుశాగ్రకు అవకాశం దక్కింది. ఇషాన్ కిషన్ కూడా వికెట్ కీపర్‌గా జట్టులో కొనసాగనున్నాడు. నాలుగో వన్డేలో శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.గిల్, రాహుల్‌కు విశ్రాంతిన్యూజిలాండ్‌తో చివరి రెండు వన్డేలకు శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్‌ను ఎంపిక చేయలేదు. రాబోయే టెస్టు సిరీస్‌ను దృష్టిలో పెట్టుకుని జట్టులో మార్పులు చేసినట్లు బీసీసీఐ ప్రకటించిన జట్ల వివరాలు చెబుతున్నాయి. తొలి మూడు వన్డేలకు కెప్టెన్‌గా వ్యవహరించిన గిల్ స్థానంలో చివరి రెండు మ్యాచ్‌లకు శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహించనున్నాడు. ఇషాన్ కిషన్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా అప్ప గించారు. అంటే కెప్టెన్సీ మార్పు ఒక్క మ్యాచ్‌కే పరిమితం కాదు.. నాలుగో, ఐదో వన్డేల్లోనూ అయ్యరే జట్టును నడిపించనున్నాడు. తిలక్ వర్మకు మరో అవకాశంతిలక్ వర్మకు చివరి రెండు వన్డేల జట్టులో చోటు దక్కింది. వికెట్ కీపర్ బ్యాటర్ కుమార్ కుశాగ్రకు తొలిసారి వన్డే జట్టులో అవకాశం లభించింది. ఇషాన్ కిషన్ కూడా వికెట్ కీపర్‌గా ఉండటంతో జట్టుకు రెండు యశ్ ఠాకూర్ కూడా జట్టులోకి వచ్చాడు. అర్ష్‌దీప్ సింగ్, కుమార్ కుశాగ్ర (వికెట్ కీపర్), మహమ్మద్ సిరాజ్, యశ్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్. ఈ జట్టులో రోహిత్, కోహ్లీ వంటి సీనియర్లతో పాటు యువ ఆటగాళ్లకు కూడా చోటు దక్కింది.

విదేశాల్లో చౌక.. భారత్‌లో ఎక్కువ..



బంగారం ధరలు తగ్గినా మనకు లాభం లేదే.. బంగారం ధరల గురించి తెలుసుకునేందుకు ప్రతీఒక్కరూ ఆసక్తి చూపిస్తూ ఉంటారు. గోల్డ్ కొనుగోలు చేయకపోయినా సరే రోజువారీ ధరలు ఎలా ఉన్నాయనేది తెలుసుకునే ప్రయత్నం చేస్తుంటారు. భారతీయులకు బంగారం అంటే ఎంత ప్రతీ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రపంచంలోనే భారత్‌లో బంగారం వినియోగం ఎక్కువగా ఉంటుంది. అయితే ప్రపంచ దేశాలతో పోలిస్తే ఇప్పటికీ భారత్‌లో బంగారం ఖరీదైనదిగా ఉంది. ఈ ఏడాది జనవరిలో బంగారం ధర ఆల్ టైం రికార్డ్ స్థాయికి చేరుకోగా.. ఆ తర్వాత పడిపోతూ వస్తోంది. ఇప్పటివరకు గరిష్ట స్థాయి నుంచి ధరలు అంతర్జాతీయ మార్కెట్లో 21.4 శాతం తగ్గాయి. అయితే దేశీయ మార్కెట్లో మాత్రం 14.9 శాతం మాత్రమే తగ్గాయి. అంతర్జాతీయ ధరలతో పోలిస్తే భారత్‌లో తక్కువ స్థాయిలో బంగారం ధరలు తగ్గాయి. దీని వెనుక ప్రధానంగా రెండు కారణాలు వినిపిస్తున్నాయని చెప్పవచ్చు.డాలర్‌తో పోలిస్తే భారత రూపీ విలువ బలహీనంగా ఉంది. భారత్ ఎక్కువగా విదేశాల నుంచి బంగారం దిగుమతి చేసుకుంటుంది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.96 వరకు ఉంది. దీంతో బంగారంను దిగుమతి చేసుకోవడం వల్ల రూపాయల్లో ఎక్కువ చెల్లించాల్సి వస్తుంది. ఈ కారణం వల్ల దేశంలో బంగారం ధరల్లో తగ్గుదల అంతర్జాతీయ ధరలతో పోలిస్తే తక్కువగా ఉంటుంది.ఈ పరిణామాన్ని గమనిస్తే అంతర్జాతీయ ధరలు, భారత ధరల్లో స్వల్ప తేడాలు ఉంటాయని అర్థం చేసుకోవచ్చు. ఇక రెండో కారణం బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచడం. దిగుమతి చేసుకునే బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచింది. ఇది కూడా ధరలపై ప్రభావితం చూపిస్తుంది. ఈ ఏడాది మార్చిలో దిగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం 6 శాతం నుంచి ఏకంగా 15 శాతానికి పెంచింది. అదనంగా 9 శాతం పెరిగినట్లయింది.
ఈ పరిణామాన్ని గమనిస్తే అంతర్జాతీయ ధరలు, భారత ధరల్లో స్వల్ప తేడాలు ఉంటాయని అర్థం చేసుకోవచ్చు. ఇక రెండో కారణం బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచడం. దిగుమతి చేసుకునే బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచింది. ఇది కూడా ధరలపై ప్రభావితం చూపిస్తుంది. ఈ ఏడాది మార్చిలో దిగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం 6 శాతం నుంచి ఏకంగా 15 శాతానికి పెంచింది. అదనంగా 9 శాతం పెరిగినట్లయింది.ఈ పరిణామాన్ని గమనిస్తే అంతర్జాతీయ ధరలు, భారత ధరల్లో స్వల్ప తేడాలు ఉంటాయని అర్థం చేసుకోవచ్చు. ఇక రెండో కారణం బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచడం. దిగుమతి చేసుకునే బంగారంపై కేంద్రం కస్టమ్స్ సుంకాన్ని పెంచింది. ఇది కూడా ధరలపై ప్రభావితం చూపిస్తుంది. ఈ ఏడాది మార్చిలో దిగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం 6 శాతం నుంచి ఏకంగా 15 శాతానికి పెంచింది. అదనంగా 9 శాతం పెరిగినట్లయింది. ఈ రెండు కారణాల వల్ల అంతర్జాతీయ మార్కెట్లతో పోలిస్తే భారత్ మార్కెట్లో బంగారం ధరల్లో తేడాలు ఉన్నాయి. డాలర్ బలపడటం, యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్లను పెంచడంతో యూఎస్ ట్రెజరీ బాండ్ల రాబడులు పెరిగాయి. దీంతో పెట్టుబడిదారులు బాండ్లకు తమ పెట్టుబడులను మార్చుకోవడంతో బంగారం ధరలు తగ్గుతూ వస్తోన్నాయి. అమెరికా-ఇరాన్ యుద్ధం వల్ల ద్రవ్య లభ్యత తగ్గింది. ఇది కూడా ధరల తగ్గుదలకు కారణంగా చెప్పవచ్చు. పెట్టుబడులను మార్చుకోవడంతో బంగారం ధరలు తగ్గుతూ వస్తోన్నాయి. అమెరికా-ఇరాన్ యుద్ధం వల్ల ద్రవ్య లభ్యత తగ్గింది. ఇది కూడా ధరల తగ్గుదలకు కారణంగా చెప్పవచ్చు

కోహ్లీ, రోహిత్ కానే కాదు.. రికార్డులే అతడి బ్రాండ్.. రహానే ఆసక్తికర కామెంట్స్..!



భారత క్రికెట్‌లో కొత్త తరం నాయకుడిగా ఎదుగుతున్న శుభ్‌మన్ గిల్ తన ఆటతో పాటు కెప్టెన్సీలోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటు న్నాడు. జట్టుకు నాయకత్వ బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా అతడి బ్యాటింగ్ జోరు తగ్గలేదు. తాజాగా మాజీ భారత కెప్టెన్ అజింక్య రహానే గిల్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ గురించి కాకుండా గిల్ ప్రదర్శనను ప్రత్యేకంగా ప్రస్తావించడం ఆసక్తికరంగా మారింది.తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన రహానే.. గిల్ బ్యాటింగ్ అద్భుతంగా ఉందని పేర్కొన్నాడు. అతడి రికార్డులు ఎన్నో విషయాలను చెబుతున్నాయని ప్రశంసించాడు. ముఖ్యంగా గిల్‌లో తనకు బాగా నచ్చేది ఆత్మవిశ్వాసమని వెల్లడిం చాడు. మైదానంలోకి అడుగుపెట్టే విధానం, ఆటపై చూపించే ఉద్దేశం, ప్రతి పరిస్థితిలోనూ ధైర్యంగా ఆడే తీరు ప్రత్యేకమని చెప్పాడు.
ఫామ్ ఎప్పుడూ ఒకేలా ఉండదని, ఒక మ్యాచ్‌లో పరుగులు చేసిన ఆటగాడు మరో మ్యాచ్‌లో విఫలమయ్యే అవకాశం ఉంటుందని రహానే అభిప్రాయపడ్డాడు. అయితే గిల్‌లో ఉన్న ఆత్మవిశ్వాసం అతడిని ప్రత్యేకంగా నిలబెడుతోం దని తెలిపాడు.223 పరుగులతో ప్రపంచ రికార్డు!గిల్ ఇటీవల సాధించిన కొన్ని అద్భుత మైన ఇన్నింగ్స్‌లు అతడి ప్రతిభకు నిదర్శనం. వెస్టిండీస్‌తో గువాహటిలో జరిగిన రెండో వన్డేలో భారీ లక్ష్య ఛేదన సందర్భంగా అజేయంగా 133 బంతుల్లో 223 పరుగులు చేశాడు. కేవలం 117 బంతుల్లోనే డబుల్ సెంచరీ పూర్తి చేసి పురుషుల వన్డేల్లో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ రికార్డు సృష్టించాడు. వన్డేల్లో కెప్టెన్‌గా అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగానూ నిలిచాడు.
ఇంగ్లండ్‌పై టెస్టుల్లోనూ విధ్వంసం!
టెస్ట్ క్రికెట్‌లోనూ గిల్ తన సత్తా చాటాడు. ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లోనూ 161 పరుగులతో సెంచరీ సాధించాడు. ఒకే టెస్టులో కెప్టెన్‌గా రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ శతకాలు బాదడం అతడి ప్రత్యేక ప్రదర్శనగా నిలిచింది.
కెప్టెన్‌గా కూడా మెరుగవుతున్నాడు!
గిల్‌లో రహానే గుర్తించిన మరో ముఖ్యమైన లక్షణం నాయకత్వం. ఆటగాళ్లను సమర్థంగా నిర్వహించడం, బౌలర్లను సరైన సమయంలో మార్చడం, మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం అతడిలో కనిపిస్తున్నాయని ప్రశంసించాడు. ప్రతి సిరీస్‌తో కెప్టెన్‌గా గిల్ మరింత పరిణతి సాధిస్తున్నాడని పేర్కొన్నాడు.చివరిగా..బ్యాటింగ్‌లో పరుగుల వరద పారిస్తూ, కెప్టెన్సీలోనూ తనదైన ముద్ర వేస్తున్న గిల్‌పై రహానే ప్రశంసలు అతడి

మీ డబ్బు డబుల్ అవ్వాలా.. కేంద్రం తెచ్చిన ఈ సూపర్ స్కీమ్‌లో పెట్టుబడితో అదిరే లాభాలు..



నేటి రోజుల్లో కేవలం డబ్బు సంపాదించడమే కాదు.. కష్టపడి సంపాదించిన రూపాయిని సరైన మార్గంలో పొదుపు చేయడం కూడా ఎంతో ముఖ్యం. చాలామంది స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్లలో ఉండే రిస్క్ చూసి అటువైపు వెళ్లడానికి భయపడుతుంటారు. పైసా నష్టం లేకుండా, ప్రభుత్వ గ్యారెంటీతో కూడిన సురక్షితమైన రాబడిని కోరుకునే వారికి పోస్టాఫీస్ అందిస్తున్న కిసాన్ వికాస్ పత్ర ఒక అద్భుతమైన మార్గంగా నిలుస్తోంది. కేవలం రూ. 1,000 నుంచే ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉండటంతో సామాన్యులకు ఇది చక్కటి ఆర్థిక రక్షణ కల్పిస్తోంది. కిసాన్ వికాస్ పత్ర అనేది కేంద్ర ప్రభుత్వ మద్దతుతో నడిచే పాపులర్ చిన్న పొదుపు పథకం. ప్రస్తుత త్రైమాసికానికి ఈ పథకంపై కేంద్ర ప్రభుత్వం వార్షికంగా 7.5 శాతం స్థిర వడ్డీని అందిస్తోంది. ఈ వడ్డీ రేటు ప్రకారం.. ఇందులో ఇన్వెస్ట్ చేసిన మొత్తం 115 నెలల్లో (అంటే సరిగ్గా 9 సంవత్సరాల 7 నెలల్లో) రెట్టింపు అవుతుంది. దీర్ఘకాలిక లక్ష్యాల కోసం, పిల్లల ఉన్నత చదువులు లేదా భవిష్యత్తు అవసరాల కోసం రిస్క్ లేకుండా పొదుపు చేయాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్.లెక్కలు ఇలా..రూ.50,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 1,00,000రూ.1,00,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 2,00,000రూ.5,00,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 10,00,000రూ. 1,000 నుంచే ప్రారంభం.. గరిష్ట పరిమితి లేదు..ఈ పథకంలో కనీస పెట్టుబడి రూ. 1,000 కాగా, ఆపై రూ.100 గుణిజాల్లో ఎంతైనా జమ చేసుకోవచ్చు. అత్యంత ఆకర్షణీయమైన విషయం ఏమిటంటే.. ఇందులో పెట్టుబడి పెట్టడానికి ఎలాంటి గరిష్ట పరిమితి లేదు. మీ ఆర్థిక స్తోమతను బట్టి లక్షల్లోనైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. ఈ ఖాతాను సింగిల్ ఖాతాగా లేదా గరిష్టంగా ముగ్గురు పెద్దలు కలిసి జాయింట్ ఖాతాగానూ ప్రారంభించవచ్చు. అలాగే 10 ఏళ్లు పైబడిన పిల్లల పేరు మీద గార్డియన్ల పర్యవేక్షణలో కూడా ఖాతా తెరిచే వెసులుబాటు ఉంది.
మధ్యలోనే డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చా?
మెచ్యూరిటీ కంటే ముందే అత్యవసరంగా డబ్బు అవసరమైతే ఏంటనే సందేహం చాలామందికి ఉంటుంది. కేవీపీ ఖాతా ప్రారంభించిన తర్వాత రెండున్నర సంవత్సరాలు పూర్తయితే, నిర్దేశిత నిబంధనలకు లోబడి ఖాతాను క్లోజ్ చేసుకుని అసలు, వడ్డీని విత్‌డ్రా చేసుకునే సదుపాయం కల్పించారు. అంతేకాకుండా ఏదైనా అత్యవసర సమయాల్లో బ్యాంకుల నుంచి పర్సనల్ లేదా బిజినెస్ లోన్లు పొందేందుకు ఈ కేవీపీ సర్టిఫికేట్‌ను పూచీకత్తుగా కూడా ఉపయోగించుకోవచ్చు.పెట్టుబడి పెట్టే ముందు తెలుసుకోవాల్సిన నిబంధనలు
చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను కేంద్ర




దీపావళి వేడుకల్లో దిల్ రాజు ఫ్యామిలీ.. భార్య, కొడుకును చూశారా?

ప్రముఖ టాలీవుడ్ నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు ఇంట్లో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందుకు సంబంధించిన ఫొటోలను దిల్ రాజు భార్య తేజస్విని సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి. దేశవ్యాప్తంగా దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మొదలు కుని సామాన్య జనాల వరకు చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ పండగను గ్రాంగ్ గా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇంట్లో కూడా దీపావళి వేడుకలు అట్టహాసంగా జరిగాయి.దేశవ్యాప్తంగా దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మొదలు కుని సామాన్య జనాల వరకు చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ పండగను గ్రాంగ్ గా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇంట్లో కూడా దీపావళి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. తన భార్య, కుమారుడితో కలిసి దీపావళి పండగను గ్రాండ్ గా జరుపుకొన్నాడు దిల్ రాజు. ఇందుకు సంబంధించిన ఫొటోలను దిల్ రాజు భార్య తేజస్విని స్వయంగా సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీంతో ఈ ఫొటోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి.తన భార్య, కుమారుడితో కలిసి దీపావళి పండగను గ్రాండ్ గా జరుపుకొన్నాడు దిల్ రాజు. ఇందుకు సంబంధించిన ఫొటోలను దిల్ రాజు భార్య తేజస్విని స్వయంగా సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీంతో ఈ ఫొటోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. ఈ ఫొటోల్లో దిల్ రాజు ఫ్యామిలీ సంప్రదాయ దుస్తుల్లో ఎంతో క్యూట్ గా కనిపించింది. భార్య తేజస్విని, కుమారుడు అన్వి రెడ్డి కూడా ఎంతో అందంగా కనిపించారు. వీటిని చూసిన సినీ అభిమానులు, నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.ఈ ఫొటోల్లో దిల్ రాజు ఫ్యామిలీ సంప్రదాయ దుస్తుల్లో ఎంతో క్యూట్ గా కనిపించింది. భార్య తేజస్విని, కుమారుడు అన్వి రెడ్డి కూడా ఎంతో అందంగా కనిపించారు. వీటిని చూసిన సినీ అభిమానులు, నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాగా దిల్ రాజు ప్రస్తుతం నిర్మాతగానే కాకుండా తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తోన్న సంగతి తెలిసిందే. అలాగే ఈ మధ్యన ఇతర భాషా సినిమాలను కూడా తెలుగు రాష్ట్రాల్లో డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. తాజాగా దిల్ రాజు డిస్ట్రిబ్యూషన్ చేసిన రామాయణ బ్లాక్ బస్టర్ దిశగా దూసుకెళ్లిపోతోంది.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది . త్వరలోనే ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎల్లమ్మతో పాటు రౌడీ హీరో విజయ్ దేవరకొండతో రౌడీ జనార్దన అనే సినిమాను నిర్మిస్తున్నారు దిల్ రాజు. రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకుడు. హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా రూపొందుతోంది. త్వరలోనే ఈసినిమా కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఎల్లమ్మతో పాటు రౌడీ హీరో విజయ్ దేవరకొండతో రౌడీ జనార్దన అనే సినిమాను నిర్మిస్తున్నారు దిల్ రాజు. రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకుడు. హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా రూపొందుతోంది. త్వరలోనే ఈసినిమా కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.



ఇండస్ట్రీలో తోపు హీరోయిన్.. 19 ఏళ్లకే స్టార్ హీరోతో ప్రేమ, పెళ్లి..

దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును, విపరీతమైన ఫాలోయింగ్‌ను సంపాదించుకున్న హీరోయిన్ నజ్రియా నజీమ్. తన సహజ నటనతో, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో అప్పట్లో కుర్రకారును ఎంతగానో ఆకట్టుకున్న ఈ బ్యూటీ, పెళ్లి తర్వాత సినిమాలకు కాస్త దూరంగా ఉంటున్నారు. అయితే తాజాగా తమిళ చిత్రసీమలోకి ఆమె సుదీర్ఘ విరామం తర్వాత రీఎంట్రీ ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా కోలీవుడ్‌లో ఆమె దాదాపు 12 సంవత్సరాల పాటు ఎందుకు గ్యాప్ తీసుకోవాల్సి వచ్చిందనే దానిపై నజ్రియా తాజాగా స్పందించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.కోలీవుడ్‌లో నజ్రియా చివరిసారిగా నటించిన డైరెక్ట్ తమిళ సినిమా విడుదలై సుమారు పన్నండేళ్లు కావస్తోంది. అయితే సినిమాల్లో విరామంపై ఆమె మాట్లాడుతూ.. తాను కావాలని కావాలని సినిమాలకు దూరంగా ఉండలేదని, కేవలం వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఈ గ్యాప్ వచ్చిందని తెలిపారు. నటనపై తనకు ఇప్పటికీ అమితమైన ప్రేమ ఉందని, అయితే తన మనసుకు నచ్చిన కథలు, బలమైన పాత్రలు కుదరకపోవడం కూడా మరో కారణమని ఆమె వెల్లడించారు. కోలీవుడ్‌లో నజ్రియా చివరిసారిగా నటించిన డైరెక్ట్ తమిళ సినిమా విడుదలై సుమారు పన్నండేళ్లు కావస్తోంది. అయితే సినిమాల్లో విరామంపై ఆమె మాట్లాడుతూ.. తాను కావాలని కావాలని సినిమాలకు దూరంగా ఉండలేదని, కేవలం వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఈ గ్యాప్ వచ్చిందని తెలిపారు. నటనపై తనకు ఇప్పటికీ అమితమైన ప్రేమ ఉందని, అయితే తన మనసుకు నచ్చిన కథలు, బలమైన పాత్రలు కుదరకపోవడం కూడా మరో కారణమని ఆమె వెల్లడించారు.పెళ్లి తర్వాత తన జీవితంలో వచ్చిన మార్పులు, కుటుంబంతో గడపాల్సిన సమయం కారణంగా సినిమాల ఎంపికలో కాస్త సెలెక్టివ్‌గా మారినట్లు ఆమె స్పష్టం చేశారు. అయితే ఇన్ని సంవత్సరాల తర్వాత నేరుగా సూర్య లాంటి స్టార్ హీరో చిత్రంతో తమిళంలో రీఎంట్రీ ఇవ్వడంపై నజ్రియా ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. సూర్య కాంబినేషన్‌లో నటిస్తున్న ఈ ప్రాజెక్ట్ తన కెరీర్‌లో అత్యంత ప్రత్యేకమైనదిగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. గతంలో ఆమె నటించిన 'రాజా రాణి' వంటి చిత్రాలు తమిళ ప్రేక్షకులను ఎంతగా అలరించాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పెళ్లి సమయం కారణంగా సినిమాల ఎంపికలో కాస్త సెలెక్టివ్‌గా మారినట్లు ఆమె స్పష్టం చేశారు. అయితే ఇన్ని సంవత్సరాల తర్వాత నేరుగా సూర్య లాంటి స్టార్ హీరో చిత్రంతో తమిళంలో రీఎంట్రీ ఇవ్వడంపై నజ్రియా ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. సూర్య కాంబినేషన్‌లో నటిస్తున్న ఈ ప్రాజెక్ట్ తన కెరీర్‌లో అత్యంత ప్రత్యేకమైనదిగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. గతంలో ఆమె నటించిన 'రాజా రాణి' వంటి చిత్రాలు తమిళ ప్రేక్షకులను ఎంతగా అలరించాయో ప్రత్యేకంగాం లేదు. ఇప్పుడు సుదీర్ఘ విరామం తర్వాత కోలీవుడ్ రీఎంట్రీ ఇచ్చిన నజ్రియా సూపర్ హిట్ అందుకుంది.



ఆ హీరో చూపించే ప్రేమ, ఆప్యాయత వేరు.

ప్రస్తుతం తెలుగులో ఫుల్ ఫామ్ లో ఉన్న సంగీత దర్శకుల్లో తమన్ అగ్రస్థానంలో ఉంటారు. సీనియర్ హీరోల సినిమాలు మొదలుకుని యంగ్ హీరోల సినిమాలకు కూడా తమనే ఇప్పుడు సంగీతం అందిస్తున్నారు. గతేడాది ఓవరాల్ గా 10 సినిమాలకు సంగీతం సమకూర్చారు తమన్. ఇక ఈ ఏడాది ఇప్పటికే తమన్ సంగీత దర్శకుడిగా వ్యవహరించిన ఎనిమిది సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ప్రస్తుతం ఈ మ్యూజిక్ సెన్సేషన్ చేతిలో మరో అరడజను సినిమాలున్నాయి. అందులో మెగాస్టార్ చిరంజీవి కాకా, బాలకృష్ణ దాదా వంటి స్టార్ హీరోల సినిమాలున్నాయి. ఇదిలా ఉంటే సినిమాలు, సంగీతం పక్కన పెడితే.. తమన్ చాలా చిన్న వయసులోనే తన తండ్రిని కోల్పోయాడు. అయితే ఇప్పుడు ఆ ఆ లోటును బాలకృష్ణ గారు భర్తీ చేస్తున్నారని ఒక సందర్భంలో బాగా ఎమోషనల్ అయ్యాడు తమన్. 'బాలయ్య చూపించే ప్రేమ, ఆప్యాయత వేరు. ఆయన నాకు ఒక తండ్రిలాగా అండగా నిలుస్తారు. ఎప్పుడూ ధైర్యం చెబుతుంటారు. కలిసినప్పుడల్లా ఆశీర్వదిస్తుంటారు. బాలయ్యతో కలిసి పనిచేస్తున్నప్పుడు ఆయన చూపించే ఆదరణ ఒక తండ్రి స్థానాన్ని గుర్తుచేస్తుంది. ఆయనను ఎదురుగా చూస్తేనే నాకు తెలియని ఎనర్జీ వస్తుంది. ఆ ఉత్సాహంతోనే ఆయన సినిమాలకు గొప్ప సంగీతం ఇవ్వాలనే కసితో పని చేస్తాను' అని బాలయ్య చెప్పుకొచ్చారు.కాగా తెలుగు సినిమా ఇండస్ట్రీకి సంబంధించి బాలయ్య-తమన్ లది సూపర్ హిట్ కాంబినేషన్ అని చెప్పవచ్చు. ముఖ్యంగా మ్యూజిక్, బీజీఎమ్ ల పరంగా ఆడియెన్స్ ను బాగా ఆకట్టుకున్నాయి. ఇప్పుడు వీరి కాంబినేషన్ లో మరో సినిమా రాబోతుంది అదే దాదా. గోపిచంద్ మలినేని తెరకెక్కిస్తోన్న ఈ హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ కు తమనే సంగీతం అందిస్తన్నాడు. ఇటీవలే ఫస్ట్ సింగిల్ రిలీజ్ డేట్ ను కూడా అధికారికంగా అనౌన్స్ చేశారు. ఈ సినిమాలోని మొదటి పాటకు 'దాదా ధమాకా' అనే మాస్ ను నవంబర్ 13న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ సినిమా షూటింగ్ కూడా దాదాపు పూర్తయ్యింది. డిసెంబర్ లోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



ఒక వ్యక్తి కష్టంలో ఉంటే.. రేణు దేశాయ్ పోస్ట్ వైరల్..

టాలీవుడ్ హీరోయిన్ రేణు దేశాయ్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్ గా ఉంటారో చెప్పక్కర్లేదు. నిత్యం ఏదోక విషయంపై తన అభిప్రాయాలను పంచుకుంటారు. అలాగే అకీరా నందన్, ఆద్యకు సంబంధించిన ఫోటోస్ షేర్ చేస్తుంటారు. తాజాగా ఆమె చేసిన ఓ ఆసక్తికర పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. సమాజంలో కష్టాలు ఎదుర్కొనే మనుషులు.. వారి పట్ల చూపాల్సిన మానవత్వం గురించి వెల్లడించింది.టాలీవుడ్ నటి రేణు దేశాయ్ గురించి చెప్పక్కర్లేదు. ఒకప్పుడు కథానాయికగా అలరించిన ఆమె ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసి కీలకపాత్రలు పోషిస్తుంది. మరోవైపు సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటుంది. తాజాగా ఆమె తన ఇన్ స్టా వేదికగా చేసిన తాజా పోస్ట్ నెట్టింట చర్చనీయాంశంగా మారింది. సమాజంలో మనుషులు ఎదుర్కొనే కష్టాలు, తోటివారి పట్ల మానవత్వం చూపాల్సిన అవసరం గురించి ఆమె అనేక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా కష్టకాలంలో ఉన్న వ్యక్తులను టార్గెట్ చేసి విమర్శించడం, వారిని మరింత మానసిక క్షోభకు గురిచేయడం, కింద పడిపోయిన వాళ్లను తొక్కడఎందుకంటే సమాజంగా మనం మంచిగా చేయగలమని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను. లేదు, నేను దయగా, తెలివిగా ఉండటానికి ఏ ం చాలా అమానుషమని అన్నారు. వాళ్లు ఏ స్థాయిలో ఉన్నా వాళ్లు కూడా ఒక మనిషే అని గుర్తించాలని.. మన ఇళ్లు బాగాలేనప్పుడు ఇతరుల ఇళ్లపై రాళ్లు వేయొద్దని రాసుకొచ్చింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్ సంస్కృతి, విమర్శలపై పరోక్షంగా స్పందిస్తూ ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. "ఇప్పటికే కాస్త పడిపోయిన వాళ్లని తొక్కడం అమానుషం!. వాళ్ళు ఈ స్థాయి లో ఉన్నా, వాళ్ళు కూడా ఒక మనిషి. ఒకరి సంతానం, ఒక పేరెంట్ ఓ, లేదా ఎవరైనా తోబుట్టువు అని మార్చిపోకూడదు. మనమే అసంపూర్ణమైన అద్దాల ఇళ్లలో నివసిస్తున్నప్పుడు దయచేసి ఇతరుల ఇళ్లపై రాళ్లు రువ్వకండి. మనమందరం మానవులం, తాదాత్మ్యం, దయ మానవులుగా పిలవబడే మొదటి ప్రాథమిక అవసరాలు! (నేను ఈ మాటలు రాశాను కాబట్టి మీ తెలివితక్కువ ఊహాగానాలు ప్రారంభించవద్దు ఎందుకంటే సమాజంగా మనం మంచిగా చేయగలమని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను. లేదు, నేను దయగా, తెలివిగా ఉండటానికి ఏ పేటీయం నుంచి డబ్బులు అందుకోలేదు. ఇది కేవలం నా మనసులోని మాటలు మాత్రమే" అంటూ రాసుకొచ్చింది. ప్రస్తుతం ఆమె పోస్ట్ నెట్టింట వైరలవుతుంది.ఇక సినిమాల విషయానికి వస్తే, వెండితెరకు కొంతకాలం దూరంగా ఆమె ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ లో కీలకపాత్రలు ఎంచుకుంటున్నారు. రవితేజ నటించిన టైగర్ నాగేశ్వరరావు సినిమాతో రీఎంట్రీ ఇచ్చిన ఆమె.. ఇప్పుడు బ్యాక్ టూ బ్యాక్ చిత్రాల్లో నటిస్తున్నారు.



పెళ్లిపీటలెక్కనున్న 'ఇరుముడి' హీరోయిన్..

ఈ ఏడాది తెలుగులో బ్లాక్ బస్టర్ గా నిలిచిన సినిమాల్లో 'ఇరుముడి' ఒకటి. శివ నిర్వాణ తెరకెక్కించిన ఈ డివోషినల్ థ్రిల్లర్ లో మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించాడు. బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా నిలిచిన ఈ సినిమాలో ప్రియా భవానీ శంకర్ హీరోయిన్ గా నటించింది. చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ మూవీ ఏకంగా రూ. 250 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ సినిమాలో రవితేజకు భార్యగా, ఓ పాపకు తల్లిగా అద్భుతంగా నటించింది కోలీవుడ్ బ్యూటీ ప్రియా భవానీ శంకర్. కాగా ఎన్నో ఏళ్లుగా సినిమాలు చేస్తోందీ అందాల తార. తమిళంతో పాటు తెలుగులోనూ హీరోయిన్ గా చేస్తోంది. అయితే ఇరుముడి హిట్ తో ఈ ముద్దుగుమ్మకు మంచి క్రేజ్ వచ్చింది. ప్రస్తుతం ప్రొఫెషనల్ లైఫ్ పరంగా ఫుల్ హ్యాపీ మూడ్ లో ఉన్న ప్రియా భవానీ శంకర్ వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఒక శుభవార్త చెప్పింది. త్వరలోనే ఈ ముద్దుగుమ్మ పెళ్లిపీటలెక్కనుంది. తన ప్రియుడు రాజ్ వెల్ రాజ్ తో కలిసి వైవాహిక బంధంలోకి అడుగు పెట్టనుందని కోలీవుడ్ లో టాక్. ఇప్పటికే వీరి పెళ్లి పనులు కూడా మొదలయ్యాయి. తాజాగా ప్రియా తన ఇన్ స్టా స్టోరీలో ప్రీ వెడ్డింగ్ ఫొటోస్ షేర్ చేయడం ఈ వార్తలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. ఈ ఫొటోల్లో సంప్రదాయ దుస్తులతో పాటు మెడలో మల్లెపూల దండలతో కనిపించారు ప్రియా భవానీ శంకర్- రాజ్. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరలవుతున్నాయి. పెద్దల ఆశీర్వాదంతో పెళ్లిపీటలెక్కనున్నట్లు సమాచారం.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.